

అలా చెప్పే దమ్ము, ధైర్యం లేదా?...
జగన్‌పై మండిపడ్డ దేవినేని


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




రాజమౌళి వ్యాఖ్యలు
ఆక్షేపణీయం: రాజాసింగ్


సంపుటి : 03 సంచిక : 280 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శనివారం 22-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పార్వతీపురం మన్యం జిల్లాలోని గ్రామాలు

# డోలీ రహిత గ్రామాలు కావాలి

### మత్స్యకారులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక : మంత్రి అచ్చెన్నాయుడు

మత్స్యకారులు-ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి వారని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు

ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని గంగపుత్రులందరికీ శుభాకాంక్షలను తెలిపారు.



మత్స్యకారులు-ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి వారని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని గంగపుత్రులందరికీ మిగతా 2లో

## చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం



ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ సీఈసీకి మమతా బెనర్జీ లేఖ

ఎవరి పేరును, పార్టీని ప్రస్తావించకుండా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా

కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శ మిగతా 2లో

## కూటమి, మోసం..

# రెండూ కవల పిల్లలు

### ఆ రూ.360 కోట్లు విడుదల చేయండి

మామిడి రైతుల సమస్యలను పరిష్కారిస్తామని, ప్రభుత్వం తరపున ఆదుకుంటామని కొద్ది రోజుల క్రితం తుఫాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలబడినప్పటికీ.. పరిశ్రమలు మాత్రం పట్టించుకోలేదు.



మామిడి రైతుల సమస్యలను పరిష్కారిస్తామని, ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మిగతా 2లో

## సీఎంగారూ.. తులం బంగారం హామీ ఏమైందిసారూ..




- ❇ షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మాధవరం
- ❇కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నగదు ప్రోత్సాహకంతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ నీటిమూటేనా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.
- ❇బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీషగౌడ్, మందాడి శ్రీనివాసరావులతో కలిసి 67 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

హైదరాబాద్: కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నగదు ప్రోత్సాహకంతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ నీటిమూటేనా మిగతా 2లో

## హైదరాబాద్‌లో ఫిజికల్

# ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్

తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ ప్రతినిధుల సహాయం కావాలి"

ఈశాన్య రాష్ట్రాల మధ్య సంబంధాలను మరింత పటిష్టపరుచుకోవడానికి భారత్ ఫ్యూచర్ సిటీలో నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు

ఈ అనుబంధ కేంద్రంలో ప్రతి ఈశాన్య రాష్ట్రం తన సొంత భవనాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు.

తెలంగాణ - ఈశాన్య రాష్ట్రాల మధ్య కళలు, సంస్కృతి, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల వంటి అంశాల్లో నిరంతర సహకారం, పరస్పర అవగాహన కోసం తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్

'సంస్కృతుల సంగమం - సమృద్ధికి సోపానం' పేరుతో ఉత్సవాలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి.

తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ వేడుక ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, గవర్నర్ సతీమణి సుధా దేవ్ వర్మ, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

దేశంలో మొట్టమొదటి "నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని" తెలంగాణ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసే ప్రణాళికలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నాయకత్వం వహించాలని కోరారు.

తెలంగాణ ఇప్పటికే ఐటీ, ఫార్మా, జీసీసీ, డేటా సెంటర్స్, హెల్త్‌కేర్ అగ్రస్థానంలో ఉన్న తెలంగాణను మరింత ఉన్నత దశకు తీసుకెళ్లాలని భావిస్తున్నాం.

### 'మీరే నాయకత్వం వహించండి'

### అన్ని రంగాలలో దేశానికి మరింతగా తోడ్పాటు అందిస్తున్నాయి

### ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు

### ఈ ప్రోగ్రాం ఎనిమిది వారాల పాటు అమలుకానుంది



"తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్" టెక్నో - కల్చరల్ ఫెస్టివల్ విజయవంతం కావడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు. ఈ ఉత్సవాలు ఈశాన్య రాష్ట్రాలకు తెలంగాణకు మధ్యన ఉన్న ఏకత్వ స్ఫూర్తిని చాటుతోంది. ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు తెలంగాణ రెండో ఇల్లు లాంటిది. హైదరాబాద్‌కు ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

ఈశాన్య రాష్ట్రాల మధ్య సంబంధాలను మరింత పటిష్టపరుచుకోవడానికి భారత్ ఫ్యూచర్ సిటీలో నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ అనుబంధ కేంద్రంలో ప్రతి ఈశాన్య రాష్ట్రం తన సొంత భవనాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. మిగతా 2లో

## ఇందిరమ్మ చీరల పంపిణీపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు



- ⌘ఇందిరమ్మ చీరల పంపిణిపై అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు.
- ⌘ఇంటింటికి ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చీరలు పంచాలని ఆదేశించారు.
- ⌘గ్రామ స్థాయిలో బృంద సభ్యులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బొట్టుపెట్టి చీరలు అందజేయాలన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణిపై అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటికి ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చీరలు పంచాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో బృంద సభ్యులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బొట్టుపెట్టి చీరలు మిగతా 2లో

## ఆ బెదిరింపుతో మోదీనే స్వయంగా ఫోన్ చేశారు



భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. ఉద్రిక్తతలను ఆపేందుకు రెండు దేశాలను సుంకాలతో మిగతా 2లో

## మరోసారి గాజాపై ఇజ్రాయెల్ మెరుపు దాడి.. 33 మంది మృతి

తాజా దాడుల్లో కనీసం 33 మంది పాలస్తీనీయులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని స్థానిక వైద్యాధికారులు తెలిపారు.



మరోసారి గాజాపై ఇజ్రాయెల్ మెరుపు దాడి చేసింది. తాజా దాడుల్లో కనీసం 33 మంది పాలస్తీనీయులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని మిగతా 2లో

## జీ20 శిఖరాగ్రంలో అమెరికా: దక్షిణాఫ్రికా

జీ20 శిఖరాగ్రం విషయంలో అమెరికా మనసు మార్చుకుందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చెప్పారు.



జొహన్నెస్‌బర్గ్: జీ20 శిఖరాగ్రం విషయంలో అమెరికా మనసు మార్చుకుందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చెప్పారు. ఇప్పటి వరకు శిఖరాగ్రాన్ని బాయ్‌కాట్ చేస్తామని మిగతా 2లో

## రాష్ట్రంలో అరటి రైతులది అరణ్య రోదన




- ▸▸రాష్ట్రంలో అరటి రైతుల జీవితం అరణ్య రోదనగా మారిందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిలా ఆరోపించారు.
- ▸▸ఎక్స్ వేదికగా షర్మిలా స్పందిస్తూ సిరులు కురిపించే అరటి పంట నేడు రైతుల కంట కన్నీరు తెప్పిస్తోందన్నారు.
- ▸▸అన్నదాతను పంట నష్టం ముంచుతుంటే కూటమి ప్రభుత్వం వారి ఆక్రందనను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మిగతా 2లో

## తీవ్ర అన్యాయం జరుగుతోంది..

# వాదనలు వినిపించండి

టీడీపీ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాల పై రాష్ట్ర హక్కులను కాపాడాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కు రాసిన లేఖను ట్విటర్‌లో పోస్టు చేశారు.

రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీ నికర జలాల్లో ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

రాబోయే కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 విచారణ ముందు తన వాదనను వినిపించే అవకాశం ప్రభుత్వానికి ఉందని తెలిపారు.

కృష్ణా నదిలో 763 టీఎంసీ నీటిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తుందని గుర్తు చేశారు.

ఈ డిమాండ్‌ను ట్రిబ్యునల్ అంగీకరిస్తే, ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు తన తుది వాదనలను వినిపించి నికర జలాలు తరలిపోకుండా అడ్డుకోవాలని సూచించారు

### ఎప్పటికీ అండగా ఉంటాం: గంగ పుత్రులకు వైఎస్ జగన్ హామీ

### కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడాలి

### "మన ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం

### మత్స్యకారులకు రూ.4,913 కోట్లు లబ్ధి చేకూర్చాం

అమరావతి : టీడీపీ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాల పై రాష్ట్ర హక్కులను కాపాడాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ మిగతా 2లో

రాబోయే కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 విచారణ ముందు తన వాదనను వినిపించే అవకాశం ప్రభుత్వానికి ఉందని తెలిపారు.కృష్ణా నదిలో 763 టీఎంసీ నీటిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తుందని గుర్తు చేశారు. ఈ డిమాండ్‌ను ట్రిబ్యునల్ అంగీకరిస్తే, ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.



## సభా హక్కుల కమిటీ ముందు రావడానికి ఎందుకు భయం?



- ❖తప్పు చేయకపోతే సభా హక్కుల కమిటీ ముందుకు రావడానికి జగన్ మీడియా ఎందుకు భయపడుతోందని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు.
- ❖తప్పుడు వార్తలు రాసి.. ఇప్పుడు ప్రోసీడింగ్స్ ను అడ్డుకుంటారా అని నిలదీశారు.

తప్పు చేయకపోతే సభా హక్కుల కమిటీ ముందుకు రావడానికి జగన్ మీడియా ఎందుకు భయపడుతోందని మిగతా 2లో

## ఆ బెదిరింపుతో మోదీనే స్వయంగా ఫోన్ చేశారు

బెదిరించినట్లు చెప్పారు. దీంతో ప్రధాని మోదీ తాము యుద్ధానికి వెళ్లబోమంటూ తనకు ఫోన్ చేసినట్లు ట్రంప్ తెలిపారు.'నేను యుద్ధాలు ఆపడంలో నిపుణుడిని. ఇప్పటికే అనేక దేశాల మధ్య ఉద్రిక్తతలను ఆపాను. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని కూడా నేనే ఆపాను. రెండు దేశాల మధ్య అణుయుద్ధం జరగకుండా అడ్డుకున్నాను. 350 శాతం భారీ సుంకాలు విధిస్తానని బెదిరించడంతో ఇది సాధ్యమైంది. ఈ బెదిరింపులతో యుద్ధానికి వెళ్లడం లేదంటూ ప్రధాని మోదీ స్వయంగా నాకు ఫోన్ చేశారు' అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు.కాగా, ఈ ఏడాది మే నుంచి ట్రంప్ 60 సార్లకుపైనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. పాక్-భారత్ మధ్య యుద్ధం తానే ఆపానంటూ ప్రపంచ వేదికగా చెప్పుకుంటున్నారు. అయితే, ఈ విషయంలో భారత్ మాత్రం మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. స్వయంగా ప్రధానే ఈ విషయాన్ని చెప్పినప్పటికీ.. ట్రంప్ ప్రకటనలు మాత్రం ఆగడం లేదు. ఏదో ఒకచోట భారత్-పాక్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రెండు దేశాల మధ్య యుద్ధం ఆపింది తానే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు.

## మరోసారి గాజాపై ఇజ్రాయెల్ మెరుపు దాడి.. 33 మంది మృతి

స్థానిక వైద్యాధికారులు తెలిపారు.అమెరికా మద్దతుతో నెల క్రితం అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ తర్వాత చోటుచేసుకున్న అత్యంత తీవ్రమైన దాడిగా ఇది నిలిచింది. ఖాన్ యూనిస్‌లోని నజర్ ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఇరానుంచి తరలించబడిన నిరాశ్రయుల టెంట్లపై జరిగిన నాలుగు ఎయిర్‌స్ట్రైక్‌లలో 17 మంది మృతదేహాలు ఆసుపత్రికి చేరాయి, వీరిలో ఐదుగురు మహిళలు, ఐదుగురు చిన్నారులు ఉన్నారు.గాజా సిటీ లో జరిగిన రెండు వేర్వేరు వైమానిక దాడుల్లో మరో 16 మంది మృతి చెందగా.. వారిలో ఏడుగురు పిల్లలు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు గుర్తించారు. ఖాన్ యూనిస్‌లో తమ సైనికులపై కాల్పులు జరగడంతో ప్రతిగా దాడులు చేశామని ఇజ్రాయెల్ పేర్కొనగా, తమ వైపు ఎలాంటి నష్టం జరగలేదని కూడా తెలిపింది. ఈ దాడులను హమాస్ "ఘోర హత్యాకాండ"గా ఖండిస్తూ, ఇజ్రాయెల్ సైనికులపై తమవారు కాల్పులు జరపలేదని స్పష్టం చేసింది. గాజా ప్రజలు రెండు సంవత్సరాల యుద్ధం ఎప్పుడు ఆగలేదనే భావనలో ఉన్నామని, కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు 300 మందికి పైగా ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయినట్టు స్థానిక అధికారులు చెబుతున్నారు.

## జీ20 శిఖరాగ్రంలో అమెరికా: దక్షిణాఫ్రికా

చెప్పిన అగ్రరాజ్యం ఇప్పుడు పాల్గొనేందుకు సానుకూలత వ్యక్తపర్చిందని ఆయన అన్నారు. ఆఖరి క్షణంలో ఈ మేరకు తమకు సందేశం అందడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మారుస్తున్నా మన్నారు. మైనారిటీ శ్వేత జాతీయులపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం వేధింపులకు పాల్పడు తున్నందున తాము ఆ దేశంలో జరిగే జీ20 శిఖరాగ్రాన్ని బహిష్కరిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే ప్రకటించడం తెల్సిందే. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా అధ్యక్షతన రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి.

## సీఎంగారూ.. తులం బంగారం హామీ ఏమైందిసారూ..

అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీషగౌడ్, మందాడి శ్రీనివాసరావులతో కలిసి 67 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నాటి సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు లక్షా పదహారువేల రూపాయలు ఇచ్చారన్నారు. కానీ, ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఈ పథకాల కింద డబ్బుతో పాటు తులం బంగారం ఇస్తామని బూటకపు మాటలు చెప్పి ప్రజలను ప్రలోభాలకు గురిచేశారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా తులం బంగారం హామీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

అందజేయాలన్నారు. ఎస్‌హెచ్‌జీ వెలుపల ఉన్న మహిళలకు వెంటనే సభ్యత్వం వెను వెంటనే చీర పంపిణీ చేయాలని మంత్రి తెలిపారు. మహిళా స్వయం సహాయక బృందాల ప్రాముఖ్యతపై నియోజకవర్గ, మండల స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.పంపిణీ వివరాలు తప్పనిసరిగా ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ క్రమశిక్షణగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు చీర అందాలన్నారు. కొత్త లబ్ధిదారుల గుర్తింపుకు పౌర సరఫరా శాఖ సహకారం తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.కాగా.. తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలైంది. కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన మహిళలకు రెండు దశల్లో చీరలను పంపిణీ చేయనున్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నిన్నటి (బుధవారం) నుంచి ఈ కార్యక్రమం మొదలవగా.. తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబర్ 9) మొదటి దశలో గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ చేస్తారు. ఇక రెండవ దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మార్చి 8 వరకు పట్టణాల్లో చీరలను పంచనున్నారు. ఇందిరమ్మ చీరలకు సంబంధించి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) పలు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. ప్రతీ మహిళకు బొట్టు పెట్టి చీరలు పంపిణీ చేయాలని స్పష్టం చేసింది.

## రాష్ట్రంలో అరటి రైతులది అరణ్య రోదన

రాష్ట్రంలో అరటి రైతుల జీవితం అరణ్య రోదనగా మారిందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిలా ఆరోపించారు. ఎక్స్ వేదికగా షర్మిలా స్పందిస్తూ సిరులు కురిపించే అరటి పంట నేడు రైతుల కంట కన్నీరు తెప్పిస్తోందన్నారు.అన్నదాతను పంట నష్టం ముంచుతుంటే కూటమి ప్రభుత్వం వారి ఆక్రందనను పట్టించుకోవడం లేదని విమర్శించారు. టన్ను ధర రూ.28 వేల నుంచి వెయ్యి రూపాయలకు పడిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు.వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ఉద్యాన శాఖ అసలు పనిచేస్తుందా అని ప్రశ్నించారు. ఆరుగాలం కష్టించి పండించిన అరటి గెలలను రైతులు పశువులకు మేతగా పడేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతు సంక్షేమం ఎక్కడుందన్నారు.

## సభా హక్కుల కమిటీ ముందు రావడానికి ఎందుకు భయం?

టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు.తప్పుడు వార్తలు రాసి.. ఇప్పుడు ప్రోసీడింగ్స్ ను అడ్డుకుంటారా అని నిలదీశారు. శాసనసభ ప్రివిలేజ్ కమిటీ ముందుకొచ్చి సాక్షిలో తప్పుడు వార్తలపై వివరణ ఇవ్వొచ్చు కదా అన్నారు. సభా హక్కుల కమిటీకి జగన్ మీడియా ఎందుకు భయపడుతోందో ప్రజలకు తెలియజేయాలన్నారు.వివరాల్లోకి వెళ్తేశాసనసభ పట్ల ప్రజల్లో తప్పుడు అభిప్రాయాన్ని కలిగించే కథనాన్ని ప్రచురించినట్లు సాక్షి ఎడిటర్ ధనంజయ రెడ్డి, చీఫ్ రిపోర్టర్ ఫణికుమార్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## అలా చెప్పే దమ్ము, ధైర్యం లేదా?... జగన్‌పై మండిపడ్డ దేవినేని

మాజీ సీఎం జగన్‌పై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పేదవాడైనా, సంపన్నుడైనా అందరికీ ఒకటే న్యాయమని.. చట్టం ముందు అందరం సమానమే అని అన్నారు. వేల కోట్లు దోచేసి సాక్షి, భారతి సిమెంట్స్‌లో జగన్ రెడ్డి పెట్టుబడులు పెట్టారని ఆరోపించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూములు దోచుకొని ఆర్థిక ఉగ్రవాదానికి జగన్ రెడ్డి పాల్పడ్డారంటూ మండిపడ్డారు. గతంలో తండ్రి వైఎస్సార్ అధికారాన్ని అడ్డంపెట్టుకొని జగన్ రూ. 43 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు.జగన్ ఆర్థిక నేరాలపై 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లు ఫైల్ అయ్యాయని అన్నారు. అక్రమాస్తుల కేసులో జగన్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారని చెప్పే దమ్ము, ధైర్యం బ్లూ మీడియాకు లేదని మండిపడ్డారు. తనకు ఫోనే లేదని చెప్పిన జగన్ రెడ్డి యూరప్ పర్యటన సందర్భంగా న్యాయస్థానానికి ఇచ్చిన నెంబర్ ట్రాక్ కాలేదన్నారు.ప్రజల పక్షాన పోరాటాలు చేసినందుకు తనపై తండ్రి, కొడుకులు తొంభై కేసులు పెడితే 19 ఏళ్లుగా వాయిదాలకు తిరుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. పక్క రాష్ట్రాల్లో ఉండి ఏపీపై విషం చిమ్ముతున్న బ్లూ మీడియా ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సిద్ధం సిద్ధం అంటే ప్రజలు 11 ఇచ్చారని.. ఇక రప్పా.. రప్పా అంటే ఒక్క సీటుకే పరిమితం చేస్తారంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

## రాజమౌళి వ్యాఖ్యలు ఆక్షేపణీయం: రాజాసింగ్

హైదరాబాద్ సిటీ: హిందు దేవుళ్లపై దర్శకుడు రాజమౌళి వ్యాఖ్యలు ఆక్షేపణీయమని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. రాజమౌళి నిజంగా నాస్తికుడైతే అదే మాట చెప్పాలన్నారు. రాజాసింగ్ గురువారం ఓ వీడియో విడుదల చేశారు. 'మా అమ్మనాన్నలు హనుమంతుడి భక్తులని, కానీ నాకు విశ్వాసం లేదు' అని రాజమౌళి వ్యాఖ్యానించడం సరికాదన్నారు. గతంలో కూడా శ్రీకృష్ణుడిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు.అలాగే శ్రీరామచంద్రుడిపై కూడా కామెంట్ చేశారన్నారు. దేవుళ్లపై అనవసరంగా మాట్లాడే దర్శక, నిర్మాతలు, నటుల సినిమాలను బహిష్కరించాలని అన్నారు. అదేవిధంగా హనుమంతుడిపై వ్యాఖ్యలు చేసిన రాజమౌళి క్షమాపణ చెప్పాలని విశ్వహిందు పరిషత్ నాయకుడు తనికెళ్ల సత్యకుమార్ పేర్కొన్నారు. ఆయన క్షమాపణ చెప్పకపోతే సినిమాలు ఆపేస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్..

తెలంగాణ - ఈశాన్య రాష్ట్రాల మధ్య కళలు, సంస్కృతి, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల వంటి అంశాల్లో నిరంతర సహకారం, పరస్పర అవగాహన కోసం తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ 'సంస్కృతుల సంగమం - సమృద్ధికి సోపానం' పేరుతో ఉత్సవాలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి. తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ వేడుక ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, గవర్నర్ సతీమణి సుధా దేవ్ వర్మ, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మొట్టమొదటి "నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని" తెలంగాణ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసే ప్రణాళికలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నాయకత్వం వహించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖతో పాటు 8 రాష్ట్రాలతో కలిసి సమిష్టిగా పని చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలు కూడా అన్ని రంగాలలో దేశానికి మరింతగా తోడ్పాటు అందిస్తున్నాయని అన్నారు. "అస్సాం, అరుణాచల్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాలకు అనుసంధాన కేంద్రంలో అవసరమైన హాస్టల్ సౌకర్యం, ఆహారం, కళలు, చేతి వృత్తులు, సంస్కృతులు, కళల ప్రదర్శనకు వేదికలుగా ఈ భవనాలు పని చేస్తాయి.త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా, తెలంగాణకు చెందిన ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా పనిచేస్తున్న నేపథ్యంలో ఇప్పటికే బలమైన సంబంధాలను కలిగి ఉన్నాం. తెలంగాణ - ఈశాన్య రాష్ట్రాల మధ్య మరింత సహకారానికి, ప్రజల మధ్య సంస్కృతుల పరస్పర మార్పిడికి ఈ ఉత్సవాలు నాంది మాత్రమే. "తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్" టెక్నో - కల్చరల్ ఫెస్టివల్ విజయవంతం కావడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు. ఈ ఉత్సవాలు ఈశాన్య రాష్ట్రాలకు తెలంగాణకు మధ్యన ఉన్న ఏకత్వ స్ఫూర్తిని చాటుతోంది. ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు తెలంగాణ రెండో ఇల్లు లాంటిది. హైదరాబాద్‌కు ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఐటీ, ఫార్మా, హెల్త్ కేర్, టూరిజం, హాస్పిటాలిటీ, స్టార్టప్, క్రీడల వంటి అన్ని రంగాల్లో విజయవంతంగా రాణిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు తెలంగాణ సమాజంతో కలిసిపోయి, ఇక్కడ అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు వారికి ధన్యవాదాలు.హైదరాబాద్, తెలంగాణ ఇప్పటికే పెట్టుబడులకు గమ్యస్థానంగా మారింది. ప్రపంచ దేశాలు పెట్టుబడుల కోసం చైనాకు ప్రత్యామ్నాయంగా చైనా o1 దేశాల కోసం అన్వేషణలో ఉన్నాయి. తెలంగాణ ఇప్పటికే ఐటీ, ఫార్మా, జీసీసీ, డేటా సెంటర్స్, హెల్త్‌కేర్ అగ్రస్థానంలో ఉన్న తెలంగాణను మరింత ఉన్నత దశకు తీసుకెళ్లాలని భావిస్తున్నాం. ఈ ప్రణాళికల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళికలతో డిసెంబర్ 8, 9 వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ - 2047 గ్లోబల్ సమ్మిట్‌కు గవర్నర్ గారి నుంచి సంపూర్ణ సహకారం, మద్దతును కోరుతున్నాం. తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలను, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 ఉద్దేశాలను దేశంలోని ప్రతి ప్రాంతానికి, ప్రపంచం నలుమూలలకు తీసుకువెళ్లడానికి తెలంగాణ - నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ ప్రతినిధుల సహాయం కావాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.ఈ ఉత్సవాల్లో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో పాటు ఈశాన్య రాష్ట్రాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఉత్సవంలో ఈశాన్య రాష్ట్రాల కళాకారులను సత్కరించారు.హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం వీలైనంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డిని అనలాగ్ ఏఐ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించారు. ట్రాఫిక్, అర్బన్ ఫ్లడింగ్, సరస్సుల రక్షణ, వాతావరణ అంచనా, పరిశ్రమల కాలుష్య నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చ జరిగింది. 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' ఆధారంగా రియల్‌టైమ్ సెన్సార్ నెట్వర్క్, స్మార్ట్ సిటీ నిర్వహణ పద్ధతులను అమలు చేయవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీలో ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రోగ్రాం ఎనిమిది వారాల పాటు అమలుకానుంది.ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులో భాగంగా సీసీటీవీ వ్యవస్థను రియల్‌టైమ్ సిటీ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌గా మార్చడం జరుగుతుంది. ట్రాఫిక్, ప్రజా భద్రత, అత్యవసర సేవలను ఏఐ ఆధారిత అంచనాలతో ఒకేచోట సమన్వయం చేస్తారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి లైవ్‌గా మానిటరింగ్ నిర్వహిస్తారు. పైలట్ ప్రోగ్రాం పూర్తయ్యే సమయానికి హైదరాబాద్ దేశంలోనే తొలి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సిటీగా మారుతుందనే అంచనాలున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీని పరిశోధన, సుస్థిర పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు. ఆర్థిక వృద్ధికి ఫిజికల్ ఇంటెలిజెన్స్ అత్యుత్తమ పరిష్కారాలను అందిస్తుందని అలెక్స్ కిప్‌మన్ పేర్కొన్నారు. డిసెంబర్ 8-9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ముఖ్యమంత్రి అలెక్స్ కిప్‌మన్‌ని ఆహ్వానించారు.

# తీవ్ర అన్యాయం జరుగుతోంది.. వాదనలు వినిపించండి

జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కు రాసిన లేఖను ట్విటర్‌లో పోస్టు చేశారు.రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీ నికర జలాల్లో ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాబోయే కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 విచారణ ముందు తన వాదనను వినిపించే అవకాశం ప్రభుత్వానికి ఉందని తెలిపారు.కృష్ణా నదిలో 763 టీఎంసీ నీటిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తుందని గుర్తు చేశారు. ఈ డిమాండ్‌ను ట్రిబ్యునల్ అంగీకరిస్తే, ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు తన తుది వాదనలను వినిపించి నికర జలాలు తరలిపోకుండా అడ్డుకోవాలని సూచించారు.1996లో నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా కూడా ఉన్న సమయంలో అల్మట్టి ఆనకట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచడం వల్ల ఏపీలోని ప్రతిపక్ష పార్టీలు , రైతులు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. నాడు చంద్రబాబు పట్టించుకోకపోవడంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు అల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు.2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు. నికర జలాలపై తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చే డిమాండ్‌కు తలొగ్గవద్దని చంద్రబాబుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.సముద్రాన్ని జీవనాధారంగా చేసుకుని, ఎగసిపడుతున్న కెరటాలతో నిత్యం పోరాటం చేస్తూ జీవనం సాగిస్తున్న గంగ పుత్రులందరికీ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సదర్భంగా తన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. "మన ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం, సాధికారతే లక్ష్యంగా 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణాన్ని చేపట్టాం. వివిధ పథకాల ద్వారా మత్స్యకారులకు రూ.4,913 కోట్లు లబ్ధి చేకూర్చాం. గతంలోనే కాదు ఇప్పుడు, ఎప్పుడూ మత్స్యకారులందరికీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని మాట ఇస్తున్నా." అని జగన్ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీ పంచాయితీ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. రాబోయే విచారణలో కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్- ×× ముందు ఏపీ వాదనను బలంగా వినిపించాలని కోరారు. కృష్ణా నదిలో 763 ఎవీజల నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని, కేఆర్ఎంబీ అంగీకరిస్తే రాష్ట్రం తీవ్ర అన్యాయానికి గురవుతుందని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు ఖజాను - ××% ముందు తన తుది వాదనలను సమర్పించి అన్యాయమైన పునర్విభజనను నిరోధించాలని లేఖలో పేర్కొన్నారు.రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ వైఖరిని జగన్ లేఖలో ఎత్తి చూపారు. 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు పని చేశారని, ఆసయంలోనే అల్మట్టి ఆనకట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ పరిణామం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హక్కులను తీవ్రంగా దెబ్బతీస్తుందని అప్పటి ప్రతి పక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ నిజాయితీ లేని వైఖరి కారణంగానే, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు అల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి అనుమతి ఇచ్చిందన్నారు. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని లేఖలో పేర్కొన్నారు.మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది, దీనిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలి. ఈ కీలక సమయంలో టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిబద్ధతను చూపించాలి. కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టిఎంసి నికర నీటిలో ఒక టిఎంసి అయినా కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టిడిపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి." అని లేఖలో జగన్ డిమాండ్ చేశారు.ముతా వాలిపోతుందని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాలానగర్, నాచారం, జీడిమెట్ల, హైదరాబాద్ లో భారీగా భూ కుంభకోణం జరుగుతోందని కెటిఆర్ ఆరోపణలు చేశారు. 9,300 ఎకరాల్లో భూకుంభకోణానికి ప్రభుత్వం, రూ. 5 లక్షల కోట్ల విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కేబినెట్ భేటీలో తెరలేపిందని ధ్వజమెత్తారు.

# పార్వతీపురం మన్యం జిల్లాలోని గ్రామాలు డోలీ రహిత గ్రామాలు కావాలి

శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. మత్స్య ఉత్పత్తిని అభివృద్ధి చేయడమే కాక, ఈ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, మత్స్యకారుల ఆదాయాన్ని పెంపొందించేందుకు, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత ఈ మూడు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టే చర్యల ద్వారానే నీలి విప్లవం నిజస్వరూపం దాల్చుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వా రంగం మరింత పురోగమించేలా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం మాట నిలబెట్టుకుని, వేట నిషేధకాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10,000 భృతిని కూటమి ప్రభుత్వం రూ.20,000కు పెంచినట్లు మంత్రి తెలిపారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.259 కోట్ల ఆర్థిక లాభం కల్పించామని పేర్కొన్నారు. కేవలం వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం ఇవ్వడం మాత్రమే కాకుండా, వలసలు వెళ్లే మత్స్యకారులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

వ్యాపార అవకాశాల వృద్ధికి చర్యలు

మత్స్య సంపద ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి అనినారు. అందుకు అనుగుణంగా వ్యాపార అవకాశాల వృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని చెప్పారు. తీర ప్రాంత ప్రజలు తమ పరిధిలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంపై శ్రద్ధవహించి, సామాజిక ఆర్థిక రంగాలలో ఉన్నతి సాధించాలన్నారు. సముద్రమే జీవనోపాధిగా చేసుకున్న గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధి, భద్రత, ఆత్మగౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.పార్వతీపురం మన్యం జిల్లాలోని గ్రామాలు డోలీ రహిత గ్రామాలు కావాలని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ లో మన్యం జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో జిల్లాలో డోలీ రహిత గ్రామాలను చూడాలన్నారు. ప్రతి గ్రామానికి ఆటో, అంబులెన్స్ వెళ్లాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200లకు పైగా గ్రామాలకు రహదారులు వేయడం జరిగిందన్నారు. మిగిలిన 284 గ్రామాల్లో రానున్న రెండేళ్లలో రహదారుల పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రహదారుల నిర్మాణంలో అటవీశాఖ అభ్యంతరాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. రైతులకు లాభసాటి వాణిజ్య పంటలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం

సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికత, సంకల్పంతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. ?ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్' హామీలు, పెంచిన పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజలకు వేగంగా, పారదర్శకంగా అందుతున్న తీరును పరిశీలించామన్నారు. ?పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రతి పౌరుడికి సుపరిపాలన అందించేందుకు, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# కూటమి, మోసం.. రెండూ కవల పిల్లలు

కొద్ది రోజుల క్రితం తుఫాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.అయితే మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలబడినప్పటికీ.. పరిశ్రమలు మాత్రం పట్టించుకోలేదు. దీంతో మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. మామిడి రైతులు నష్టపోకుండా ఆదుకునేందుకు ప్రభుత్వం తరపున కిలో రూ. 4, ఫ్యాక్టరీల రూ.8 కలిపి మొత్తంగా రూ. 12 ఇస్తానని చెప్పి ఇప్పుడు విస్మరించారని రోజా ఆరోపించారు. మామిడి రైతులకు ఇస్తామన్న రూ. 180 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినా కొనుగోలు చేసిన ఫ్యాక్టరీలు మాత్రం ఇవ్వాల్సిన రూ. 360 కోట్లను విడుదల చేయలేదని తెలిపారు.అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని 45 వేల మంది రైతులు పండించిన మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో వైఎస్ జగన్ బంగారుపాలెం పర్యటన చేశారు. దీంతో రైతులను తప్పుదోవ పట్టించడానికి కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి 45 వేల మంది రైతులు పండించిన 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తోలారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ఒక్క కిలోకు ప్రభుత్వం 4 రూపాయలు ఫ్యాక్టరీలు 8 రూపాయలు చొప్పున మొత్తం కిలో మామిడికి 12 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. నెలలు గడిచినా ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన 360 కోట్లు విడుదల చేయలేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కిలోకు 8 రూపాయల చొప్పున 360 కోట్లు విడుదల చేయాలి." అని మంత్రి రోజా డిమాండ్ చేశారు. మోసం, కూటమి ప్రభుత్వం రెండూ కవల పిల్లలుగా మారిపోయాయని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి ఆర్కే రోజా. చంద్రబాబు ప్రభుత్వం రైతులను దారుణంగా మోసం చేస్తోందన్నారు. అన్నం పెట్టే రైతులను కూడా మోసం చేయడానికి కూటమి ప్రభుత్వానికి మనసు ఎలా వస్తుందో అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులను ఆదుకోవాలని రోజా డిమాండ్ చేశారు.మాజీ మంత్రి ఆర్కే రోజా ట్విట్టర్ వేదికగా..'సొంత జిల్లా మామిడి రైతులను మోసం చేస్తున్న చంద్రబాబు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని 45 వేల మంది రైతులు పండించిన మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మామిడి రైతులకు అండగా ఉండటం కోసం బంగారుపాలెం పర్యటన చేశారు. జగనన్న వస్తుండటంతో భయపడ్డ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు.. రైతులను తప్పుదోవ పట్టించడానికి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి 45 వేల మంది రైతులు పండించిన 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తోలారు.అప్పుడు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ఒక్క కిలోకు ప్రభుత్వం 4 రూపాయలు ఫ్యాక్టరీలు 8 రూపాయలు మొత్తం కిలో మామిడికి 12 రూపాయలు ఇస్తామని చెప్పారు. నెలలు గడిచినా ప్రభుత్వం ఇవ్వాల్సిన 180 కోట్లు, ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన 360 కోట్లు విడుదల చేయలేదు. రైతు సంఘాలు ఆందోళన చేయడం వారికి అండగా నా వంతు బాధ్యతగా నేను కూడా రైతుల ఆందోళనకు అండగా నిలబడ్డాను. విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన 180 కోట్లు విడుదల చేశారు. అయితే, ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన 360 కోట్లు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతుండటంతో ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన 360 కోట్లు ఇవ్వకపోతే రైతులకు మద్దతుగా పోరాటం చేశామని నేను మాట్లాడిన విషయం మీకు తెలిసిందే.తాజాగా ప్రభుత్వం ప్యాక్టరీ యాజమాన్యం ఇవ్వాల్సిన 8 రూపాయలు కాకుండా ప్రభుత్వం ఇచ్చినట్లే 4 రూపాయలు ఇస్తుంది. కొన్ని చోట్ల మూడు రూపాయలు కూడా ఇస్తున్నారని కూడా రైతులు తమ బాధను నాకు చెప్పినప్పుడు చాలా బాధేసింది. అన్నం పెట్టే రైతులను కూడా మోసం చేయడానికి కూటమి ప్రభుత్వానికి మనసు ఎలా వస్తుందో.. ప్రభుత్వ మోసం వల్ల 45 వేల మంది రైతులు 180 కోట్లు నష్ట పోవాల్సి వస్తుంది.

# చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం

దేశంలోకి వచ్చే చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై మమతా బెనర్జీ సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు.కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని ఆయన నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. కానీ, కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే, ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తోన్న విషయం తెలిసిందే. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతా బెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆమె ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ రుద్దుతున్నారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం" అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ము కోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్య లకు పాల్పడు తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## జనగామ, శివారు రాంరెడ్డి పల్లి లో కురుమ సంఘాల రేకుల షెడ్డు కోసం శంకుస్థాపనలు చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలంలోని జనగామ, శివారు రామిరెడ్డిపల్లి లో కురుమ సంఘం కళ్యాణ మండపాల రేకుల షెడ్డులకు శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శంకుస్థాపనలు చేశారు. శివారు రామ్ రెడ్డి పల్లి లో కురుమ సంఘం ప్రాంగణంలో కళ్యాణ మండపం కోసం తన సొంత నిధులతో రేకుల షెడ్డు, జనగామ గ్రామంలోని కురుమ సంఘం ఆవరణలో రేకుల షెడ్డు కళ్యాణ మండపం కోసం శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సొంత నిధులతో నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ, కురుమ సంఘం సదరు సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపులు స్థల మార్పిడి కొరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన దోమకొండ యువత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ప్రస్తుతం ఉన్న మద్యం షాపులపై గ్రామస్తులు అభ్యంతరం చేశారని అన్నారు. దోమకొండ గ్రామంలోని మద్యం దుకాణాలు ప్రస్తుతం ఉన్న స్థలం వద్ద గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న మద్యం షాపులు స్థలం వద్ద ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి రక్షణ లేదు, గతంలో ఈ రెండు మద్యం షాపుల వద్ద జరిగిన సంఘటనలు అధికారులకు తెలిసి కూడా కూడలి వద్ద ఉన్న జనావాసాల మధ్యన గ్రామ ప్రజలు ప్రయాణించి చోట పర్మిషన్లు ఇవ్వడం జరిగిందిని అన్నారు. ఈ కూడలి వద్ద గ్రామ మహిళలు, కాలేజీ విద్యార్థులు,స్కూల్ పిల్లలు ఆర్టీసీ బస్సులలో, ఆటోలలో, స్కూల్ బస్సులలో, ప్రయాణిస్తుంటారని అన్నారు. ఈ మద్యం షాపుల వలన వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్నాయి . కావున ఈమద్య షాపులను జనావాసాలు లేని చోట ప్రజలకు అంతరాయం కలిగించని చోట ఊరి చివరన ఏర్పాటు చేయించేలా చూడాలని కోరుతున్నాట్లు తెలిపారు. విజ్ఞప్తి పత్రాన్ని దోమకొండ అధికారులైన ఎమ్మార్వో , ఎక్సైజ్ సీఐ కామారెడ్డి ప్రజావాణి కలెక్టరేట్లో వినతి పత్రం ఇవ్వడం కూడా అందజేయడం జరిగిందాని అన్నారు. ప్రభుత్వ అధికారులు సానుకూల స్పందన కనిపించక పోవడంతో. దోమకొండ యువత కామారెడ్డి శాసనసభ్యుల దృష్టికి తీసుకు తీసుకువచ్చారు. మా ఈ విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించగలరని దోమకొండ గ్రామ స్థానిక యువత ఎర్వ వేణుమాధవ్ రాగుల నరేష్ గౌడ్ భూపాల రాహుల్ ఎర్వ వెంకటేష్ రాగుల శ్రావణ్ గౌడ్ కోరారు.

## శీర్షిక మౌన నేస్తాలు



భగ భగ మండుటెండలో జడువక మనకు చల్లని నీడతో స్వాగతమిచ్చె చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించు బడిపిల్లలకు బెంచిలై,బడిపంతులకు కుర్చీలై ప్రేమతో వారిని బరువనక మోసే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని, మొక్కలను నాటు, నాటించు వృద్ధాప్యములో పెద్దకొడుకువోలే చేతికర్రై సేవలందించే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని, మొక్కలను నాటు నాటించు దివ్య ఔషధాలు అందించి మహమ్మా రిజబ్బులను నయం చేసే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించు విందు వినోదాల్లో మధుర ఫలాలు అందించి నీకు పేరు ప్రఖ్యా తలు తీసుకవచ్చే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించు సకాలంలో వర్షాలు అందించి రైతన్నల పాలిట కల్పవృక్షమైనిలిచే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించు మన పుట్టుక నుండిగిట్టేవరకు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు మన మనుగడకు జీవనాధారం నిలిచే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించు రచన మంజుల పత్తిపాటి మాజీ డ్కెరెక్టర్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్




**ఆలేరు నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన బోట్ల మల్లమ్మ, రాపోల్ ప్రకాష్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఏ ఎజాజ్, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, కాసుల భాస్కర్, ఎం వెంకటరెడ్డి, సుక్క సుధాకర్, రామస్వామి, మెరుగు శ్రీధర్, మోరిగాడి రాము, మోతే వెంకటేష్, తిరుపతి, గ్యార సురేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు....

## రైల్వే అండర్ పాస్ కోసం బిజెపి రిలే నిరాహార దీక్షలు




**ఆలేరు నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండగూడెం గ్రామ సమీపంలోని రైల్వే గేట్ వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బిజెపి మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ అన్నారు. రైల్వే గేట్ స్థానంలో వండర్ ఫాస్ట్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైల్వే గేట్ నిత్యం పడి ఉండడం వలన సమీపంలోని గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం రైల్వే గేటు స్థానంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. వెంటనే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకోకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు తునికి దశరథ, మండల కార్యదర్శి బైరిక్ మహేందర్ గౌడ్, వడ్డేమాన్ నరేందర్, తదితర నాయకులు పాల్గొనగా, బి ఆర్ ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు....

## శబరిమలలో మహిళా భక్తురాలి మృతి హైకోర్టు ఆగ్రహం..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శబరిమల క్యూలైన్‌లో స్పృహ కోల్పోయి కోజికోడ్ జిల్లా కోయిలాండికి చెందిన 58 ఏళ్ల సతీ అనే మహిళ మృతి చెందారు. పెరుగుతున్న రద్దీకి తగిన ఏర్పాట్లు చేయడంలో వైఫల్యంపై కేరళ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ఆరు నెలల ముందే అవసరమైన ఏర్పాటు ఎందుకు చేయలేదని ప్రశ్నించిన న్యాయస్థానం, రద్దీ నియంత్రణ లేకపోతే పెద్ద విపత్తు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. దేవస్థానం బోర్డు శుక్రవారం లోపు వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

## మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు సమస్య, లైటింగ్ సమస్యను పరిష్కరించాలి



**మణుగూరు, నవంబర్ (అఖండ భూమి న్యూస్ )**అఖిలపక్ష పార్టీలు, సంఘాల డిమాండ్.మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు సమస్యను, లైటింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ కు ఈ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కు ఈ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు యొక్క పరిస్థితిని,ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని,సమస్య తీవ్రతను అర్థం చేసుకొని తక్షణమే మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు మరమత్తులు వెంటనే చేపట్టాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో ఎమ్మెల్యే దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తామని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతామని అన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం గానీ, ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ నిర్లక్ష్యం చేస్తే అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.మధుసూదన్ రెడ్డి, బత్తుల.వెంకటేశ్వర్లు, (సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్), దుగ్యాల. సుధాకర్, జక్కుల. రాజబాబు, తోట. రమేష్, జి.వెంకటేశ్వర్లు (సిపిఐ), వై. పూర్ణచందర్ రావు, యార్లగడ్డ. రాజా, మద్దెల. భద్రయ్య, (టిడిపి), లింగంపల్లి. రమేష్, (బిజెపి), రవి (ఎన్ డి), బోయిల్ల. వెంకటేశ్వర్లు, కొండయ్య, చిట్యాల. రజిత (ఎమ్మార్పీఎస్), జె. సూర్యనారాయణ, తురక. మధు (బీసీ సంఘం), వేర్పుల. నరేష్ (మాల మహానాడు) తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో పొరుగువారి హక్కులు పుస్తకావిష్కరణ




**బూర్గంపాడు, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు జనాబ్ జహీర్ పాషా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం పుస్తకం ఆవిష్కరించారు సారాపాక లోని సాజిదా మజీద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జహీర్ పాషా మాట్లాడుతూ...జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పొరుగువారి హక్కుల గురించి అవగాహన పెంచడానికి మరియు సమాజ బంధాలను బలోపేతం చేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించింది,ఇది నవంబర్ 21నుండి 30, 2025 వరకు జరుగుతుంది. ఈ ప్రచారం పొరుగువారి హక్కుల గురించి అవగాహనను పెంచడం, ఒంటరితనాన్ని తగ్గించడం మరియు సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు.నేటి ఆధునిక సమాజంలో ఒకే చోట నివాసం ఉంటున్న వారిలో ఒకరితో ఒకరికి ఏమాత్రం సంబంధాలు ఉండటం లేదన్నారు ఇలాంటి తరుణంలో జమాతే ఇస్లామీ హింద్ జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి మనుషుల మధ్య ఉండాల్సిన ప్రేమ అనురాగం ఒకరికొకరు అందించుకునే సహాయ సహకారాలు గుర్తు చేయనున్నట్లు తెలిపారు పొరుగువారి హక్కుల ప్రచారం పేరుతో ఒక ప్రచారాన్ని చేపట్టింది.అన్నారు వీటి లక్ష్యాలు: పొరుగువారి హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. పొరుగువారి మధ్య సంబంధాలను మెరుగుపరచడం మరియు సామరస్యాన్ని పెంపొందించడం. సమాజంలో ఒంటరితనాన్ని తగ్గించడం మరియు బంధాలను బలోపేతం చేయడం. ఉద్యమ కన్వీనర్ సైదుద్దీన్ మాట్లాడుతూ... నేటి ఆధునిక సమాజంలో ఒకే చోట నివాసం ఉంటున్న వారిలో ఒకరితో ఒకరికి ఏమాత్రం సంబంధాలు ఉండటం లేదన్నారు ఇలాంటి తరుణంలో జమాతే ఇస్లామీ హింద్ జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి మనుషుల మధ్య ఉండాల్సిన ప్రేమ అనురాగం ఒకరికొకరు అందించుకునే సహాయ సహకారాలు గుర్తు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న ముదిరాజుల భారీ నిరసన

బిజాతీయ రహదారుల దిగ్బంధం

బిబిసీ ఏ గ్రూప్ లో చేర్చకుంటే ఆందోళన ఉధృతం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 1న కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను ముదిరాజులు దిగ్బంధం చేస్తున్నారని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, ప్రధాన కార్యదర్శి బొక్కల వేణు, కోశాధికారి లీగల్ అడ్వైజర్ ఎం రవీందర్, ఉపాధ్యక్షులు గోపాల్ తెలిపారు. కామారెడ్డి లో వారు విలేకరులతో మాట్లాడారు. ముదిరాజు లను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులో చేర్చుతామని ఎన్నికల హామీ ఇచ్చిందని ఇప్పటివరకు రెండేళ్లు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీసీ ఏ గ్రూపులో చేర్చాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. ముదిరాజులను బీసీ ఏ గ్రూపులో చేర్చకుంటే రిజర్వేషన్లు కల్పించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లాలో రెండు జాతీయ రహదారులను డిసెంబర్ ఒకటిన ముట్టడించి చేసి రవాణా వ్యవస్థను దేశవ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభిస్తామని తెలిపారు.50 లక్షల మంది ముదిరాజులు జాతీయ రహదారులపై నిలిచి నిరసన తెలుపుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీఏ గ్రూపులో చేర్చే హామీ అమలు చేయకుంటే దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా రాకపోకలను స్తంభింప చేస్తామని ముదిరాజులు నిరసన వ్యక్తం చేస్తారని వారు తెలిపారు. ముదిరాజు లను బీసీఏ గ్రూపులో చేర్చుకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వివిధ రూపాల్లో ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామని కామారెడ్డి జిల్లా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు విజయానంద్ వేణు రవీందర్ గోపాల్ తెలిపారు.

## వయోవృద్ధులకు అనుభవం, జ్ఞానం సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమైనది కలెక్టర్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం, విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. మహిళలు, పిల్లలు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం %– 2025 B¸y□T: »»Older Persons Driving Local & Global Action – మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" అనే దీమ్ తో జిల్లా కేంద్రం లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం, విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వము అమలు చేస్తున్న వివిధ పథకాల పై ఆయన వివరించారు. సమాజానికి అనుభవం, ధర్మం, విలువల ప్రతి రూపమని, వారి ఆరోగ్యం, భద్రత, గౌరవం ప్రభుత్వం సమాజం ఉమ్మడిగా కాపాడాల్సిన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థీమ్ »»%Older Persons Driving Local & Global Action - మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" వయోవృద్ధుల పాత్రను ప్రపంచవ్యాప్తంగా ఉన్నతంగా ప్రతిబింబిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులకు వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన వారికి మెమొంటోలు అందించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో %ఎషీ% ప్రమీల , రెడ్ క్రాస్ సొసైటీ రాజన్న, తహసిల్దార్ జనార్ధన్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ రాజేశ్వర రావ్, విఠల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ , వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై బీజేపీ ఒడిశా ఫార్ములా.. ప్లాన్ షురూ...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ దక్షిణాదిలో ఉన్న తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెంచనుంది బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ దక్షిణాదిలో ఉన్న తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెంచనుంది. దక్షిణాది రాష్ట్రాల్లో బలహీనంగా ఉండటంతో బీజేపీ తెలంగాణను తమ విజయానికి గేట్ వే గా మార్చుకోవాలని పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. అందుకోసమే ఇకపై కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటిస్తూ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రానున్న కాలంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కూడా మంజూరయ్యే అవకాశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పడం విశేషం. అంటే ఇక దక్షిణాదిలో కర్ణాటక తర్వాత తెలంగాణను తమ అడ్డాగా చేసుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. మరో మూడేళ్ల సమయం ఎన్నికలకు ఉండటంతో ఇక నాయకుల పర్యటనలతో తెలంగాణను హోరెత్తించనున్నారు.

### పార్లమెంటు ఎన్నికల్లో...

మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది స్థానాలు రావడంతో ఇక్కడ అధికారంలోకి రావడానికి ఎక్కువ అవకాశాలున్నాయని పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఎప్పటి నుంచో తెలంగాణపై బీజేపీ నాయకత్వం నజర్ పెట్టినా మొన్నటి ఎన్నికల్లో కొంత సానుకూల వాతావరణం కనిపించింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ అత్యధిక అసెంబ్లీ స్థానాలను గతంలో ఎన్నడూ లేని విధంగా కైవసం చేసుకుంది. అయితే ఇక్కడ ఒడిశా ఫార్ములాను బీజేపీ ప్రయోగించే అవకాశాలు లేకపోలేదు. ఒడిశాలోనూ తొలుత అక్కడ కాంగ్రెస్ ను బలహీనపర్చింది. తర్వాత నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ను ఓడించి ఒడిశా రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది.

### ఇక్కడ రివర్స్ లో...

అయితే ఇక్కడ ఆ ఫార్ములా రివర్స్ లో చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే రెండుసార్లు అధికారాన్ని పొందిన ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ ను తొలుత బలహీనం చేసిన తర్వాత ఇప్పుడు అధికారంలో ఉన్న జాతీయ పార్టీ కాంగ్రెస్ నుంచి అధికారాన్ని వేరు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. దేశంలో కర్ణాటక, తెలంగాణ వంటి పెద్ద రాష్ట్రాలే కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. వాటిని కూడా తమ చేతికి అందుకోవాలన్న ప్రయత్నంలో భాగంగా కర్ణాటకలో ఈసారి తమదే అధికారం అని నమ్ముతున్న బీజేపీ కేంద్ర నాయకత్వం, తెలంగాణలో మాత్రం పార్టీ నాయకత్వంతో పాటు క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని రకాల వ్యూహాలను సిద్ధం చేస్తుంది. ఒంటరిగానే తెలంగాణలో ఒంటిచేత్తో అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించిందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

అఖండ భూమి

శనివారం 22-11-2025

# మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టి కేసులు నమోదు చేయాలని (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు సునావత్ గణేష్ నాయక్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని లిఆదివాసి కాంగ్రెస్ పార్టీ (ఎస్టీ సెల్ డిపార్ట్మెంట్) జిల్లా అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్ గారు ,లంబాడా హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పిఎస్) జిల్లా అధ్యక్షు.కామారెడ్డి జిల్లా కమిటి తరుపున కామారెడ్డి జిల్లా పోలీస్ ఉన్నంత అధికారులను కోరారు, గురువారం రోజున సిరికొండ మండలం పాకాల గ్రామంలో అతి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరం ఎక్కిన పూర్ణ తండ్రి దేవదాస్ చనిపోయినందుకు మాలోత్ పూర్ణ వారి కుటుంబ సభ్యులను పమర్శించడానికి ధైర్యము ,భరోసా ఇవ్వడానికి వెళ్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కాన్వాయ్ ను రామారెడ్డి దుర్గా వైన్స్ లో మద్యం సేవిస్తూ , మాటుగాచి దుర్గా వైన్స్ ఎదురుగా వైన్ లోపలి నుండి హఠాత్తుగా సీతక్క కాన్వాయ్ పై మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి కొంతమంది బి,ఆర్,ఎస్ నాయకుల వారి అనుచరులతో రైతు ముసుగులో శీతక్క కాన్వాయ్ ను ఆకస్మతుగా ఎదురుగా వచ్చి అడ్డుకున్నారు అని అన్నారు.దీని వెనకాల ఎల్లారెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ హస్తము ఉందని వారి పైన కూడా కేసు నమోదు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ని కోరుతున్నాం అన్నారు. కాన్వాయ్ వెళ్తున్న సమయంలో కారు అదుపు తప్పి డ్రైవర్ కంట్రోల్ చేయకపోతే పెద్ద ప్రమాదం జరిగేది దానికి గిరిజన మంత్రి సీతక్కను బద్నాము చేయాలని మాజీ ఎంపీపీ అగ్రవర్ణ దశరథ్ రెడ్డి పడిగల శ్రీనివాస్ కొంతమంది అనుచరులతో అడ్డు రావడం దారుణం అన్నారు. గిరిజన అమ్మాయి పూర్ణ ను పరామర్శించడానికి జీర్ణించుకోలేక ఇటువంటి పాల్పడిన సంఘటనకు చింతిస్తున్నాం అన్నారు. అడ్డుకున్న వ్యక్తులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసు ఉన్నంత అధికారులకు కోరారు, లేనియెడల నారెడ్డి దశరథ్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు రూప్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బద్రి నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవి నాయక్ , టౌన్ ప్రెసిడెంట్ రొతవన్ మోహన్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు సదర్నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నియంత్రత్వపోకడలు.. రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి : ప్రత్తిపాటి

న్యాయస్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనలతో... న్యాయవ్యవస్థపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు

పసుమర్రులో 11.20 ఎకరాల చెరువు ఆక్రమణ.. అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే నిగ్గుతేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ అధికారులు.. కృష్ణారెడ్డి డొంకలోని ఆక్రమణలు వెంటనే తొలగించాలి.

సీసీఐ అధికారులు నిబంధనలు సడలించైనా పత్తి రైతుల్ని ఆదుకోవాలి.

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో (ప్రజాదర్బార్) భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, విలేకరులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** గత పాలకుల భూ దోపిడీ, ప్రభుత్వ స్థలాలు, ప్రజల భూముల అన్యాక్రాంతం ఇప్పట్లో కొలిక్కి వచ్చేట్టు కనిపించడం లేదని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే భూ ఆక్రమణల సమస్యల్ని ప్రభుత్వం, అధికార యంత్రాంగం పరిష్కరిస్తున్నా, మరలా రోజురోజుకీ కొత్తవి పుట్టుకొస్తున్నాయని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు..

**న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి..**

అడ్డగోలుగా ఆర్థిక నేరాలకు పాల్పడి, ఇప్పటికే 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్, తాజాగా సీబీఐ కోర్టుకు హాజరయ్యే క్రమంలో హంగామా సృష్టించడం ప్రజాస్వామ్య నిబంధనలకు పూర్తి విరుద్ధమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గౌరవించాల్సిన న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ఎదుట బలప్రదర్శనలు చేయడం కోర్టుకు గైర్హాజరు అవ్వాలన్న జగన్ ముందస్తు ప్రణాళికలో భాగమేనన్నారు. న్యాయస్థానాలు అందరి విషయంలో ఒకే విధంగా ఉంటాయనే భావనను ప్రజలకు కలిగించడంలో న్యాయవ్యవస్థ పక్షపాతంగా వ్యవహరించాలని, జగన్ నియంత్రత్వపోకడలు, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్ లో నిన్నటి తరహా ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.న్యాయస్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనలు..ఇతర చర్యలతో న్యాయవ్యవస్థపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు.

**చెరువు అన్యాక్రాంతం వ్యవహారం నిగ్గుతేల్చండి..**

పసుమర్రు గ్రామంలోని 11.20 ఎకరాల చెరువును పట్టాభూమిగా మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, అన్యాక్రాంతం చేసినట్టు, స్థానికంగా ఉన్న కృష్ణారెడ్డి డొంకలో ఆక్రమణలు పెరిగిపోయినట్టు నేడు ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినట్టు ప్రత్తిపాటి తెలిపారు. సర్వే నంబర్లు జాగ్రత్తగా పరిశీలించి, రీసర్వే చేసి చెరువు అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం నిగ్గుతేల్చి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారుల్ని ఆదేశించామని, పట్టణ వ్యాప్తంగా ఉన్న కాలువలు, రోడ్లపై ఉన్న ఆక్రమణల్లో చాలావరకు తొలగించామని, మిగిలిన వాటిపై కూడా దృష్టి పెడతామని ప్రత్తిపాటి చెప్పారు.

**ఆక్రమణల వల్ల అందరికి నష్టమే**

కాలువలు, రోడ్లు ఆక్రమించడం..నిర్మాణాలు చేపట్టడం గత ప్రభుత్వ హాయాంలో చాలామందికి పరిపాటిగా మారింద ని, ఈ ప్రభుత్వం ఆక్రమణల్ని ఉపేక్షించబోదని ఆయన స్పష్టంచేశారు. వాహనాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్లు, డ్రైన్లు ఆక్రమిస్తే అది ఎప్పటికైనా సమస్యగానే మారుతుందని, ఆక్రమణల వల్ల తమ స్థలాలు, భవనాల విలువ కూడా తగ్గిపోతుందనే నిజాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. నివాసాలు లేని పేదలకు టిడ్కో గృహాలు నిర్మించామని, వాటిని సద్వినియోగం చేసుకోకుండా కాలువలపై నిర్మాణాలు చేపట్టడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**నిబంధనలు సడలించైనా పత్తి రైతులకు న్యాయం చేయాలి**

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లలో వేగం పెంచాలని, తేమ నిబంధనలు సడలించైనా రైతులకు న్యాయం చేయాలని సీసీఐ అధికారుల్ని కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్నందున, ముఖ్యమంత్రి కూడా దృష్టి పెట్టారన్నారు. పత్తి రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయి, చెప్పలేని బాధలో ఉన్నారనే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్టు మాజీమంత్రి తెలిపారు. రైతుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి తప్పకుండా న్యాయం చేస్తారనే నమ్మకం రైతాంగంలో ఉందన్నారు.

**రేషన్ అందకపోతే వెంటనే ఫిర్యాదు చేయండి...**

రేషన్ పంపిణీలో జరిగే అవకతవకలు, కార్డుదారులకు సకాలంలో సరుకులు ఇవ్వకపోయినా వెంటనే అధికారులకు తెలియచేయాలని ప్రత్తిపాటి ప్రజలకు సూచించారు. రేషన్ సరకుల పంపిణీ పేదల్ని దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరిగిందని, కార్డుదారులకు నిర్ణీత వేళల్లో డీలర్లు విధిగా రేషన్ ను అందించాలని ప్రత్తిపాటి సూచించారు.

**అర్జీల పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ ..**

ప్రజలందించే అర్జీల పరిష్కారంపై అధికారుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామన్న ప్రత్తిపాటి.. ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు, టీడీపీ కేంద్ర కార్యాలయం ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. తమ దృష్టికి వచ్చే సమస్యల్లో ఎన్ని పరిష్కరించాము..ఎన్ని అపరిష్కృతంగా ఉన్నాయి... ఎందుకు పరిస్కారం కాలేదనే వివరాల్ని కూడా కేంద్ర కార్యాలయంలోని గ్రీవెన్స్ విభాగానికి తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీమండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సేవ సర్పంచ్ మంగ బొజ్జియ్య నేతృత్వంలో భారీ పారిశుద్ధ్య శిబిరంబీ

## చెత్తకుప్పలను జె.సి.బి ట్రాక్టర్లు వినియోగించి తొలగించి డంపింగ్ యార్డ్ కి తరలింపులు

**రంపచోడవరం, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో సీతంశెట్టి నగర్ / ఎర్రంద్ రెడ్డి నగర్ ఈ రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు "ఫ్రైడే ు డ్రై డే" కార్యక్రమం భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ శ్రీ మంగ బొజ్జయ్య ఆధ్వర్యంలో ప్లాన్ చేసి క్రియాత్మకంగా జరిపారు. ఎంపీపీ స్కూల్ వెనుక వైపుని, సీతంశెట్టి మరియు ఎర్రం రెడ్డి నగర్ వీధులు వంటి ప్రాంతాల్లో పేరుకుపోయిన భారీ చెత్త కుప్పలను జె.సి.బి.యంత్రాలు, ట్రాక్టర్లు ఉపయోగించి తొలగించి దగ్గరి డంపింగ్ యార్డ్ కి తరలించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా స్థాయిలో అధికారులు, పంచాయతీ అధికారులు, గ్రామ సిబ్బంది, వాలంటీర్లు శక్తివంతంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాలక వ్యక్తులలో డిఎల్డిఓ కోటేశ్వరరావు, ఎంపీడీవో టీవీఎస్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై రాజు, పంచాయతీ కార్యదర్శి బి. కామరాజు సహా పంచాయతీ సచివాలయ సిబ్బంది ఉన్నారు. సర్పంచ్ మంగ బొజ్జయ్య మాట్లాడుతూ, "ప్రజా ఆరోగ్యం, పల్లె అందరికి తాజాగా ఉండాలన్నది ప్రభుత్వ ప్రధాన కొత్త దృక్పథం. ఫ్రైడే డ్రై డే





విభాగంలో ప్రతి వారపు స్వచ్ఛతా చర్యలు కొనసాగుతాయి. పట్టణ వీధులలో చెత్త నిల్వ అవాకా పంపకాలు, కాలుష్యం తగ్గడానికి స్థానికుల సహకారం చాలా ముఖ్యం," అంటూ ప్రజల సహాయాన్ని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి అధికారులు మరియు పంచాయతీ కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ, ఆపదకాలంలో చెత్త నిల్వలు తొలగించడం మాత్రమే కాకుండా, పరిసరాల్లో నిలిచే చెత్తం నిల్వలు తగ్గించేలా ప్రజాస్రవంతి అవగాహన కార్యక్రమాలు కూడా తీసుకెళ్ళాలని సూచించారు. వారు ఇలాంటివి సాధారణంగా నిర్వహిస్తూనే ఉండడంతో, సాధ్యమైనంత త్వరలో మరిన్ని పాఠశాలలు, పబ్లిక్ ప్లేసులు, మరియు ప్రాంతీయ రహదారులపై శు భ్రత చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సముదాయంగా సేకరించిన చెత్తను వర్గీకరణ ముందు డంపింగ్ యార్డ్ కి తరలించి, తదుపరి దశలో పునఃప్రాసెసింగ్ / డికంపోజింగ్ విధానాల ద్వారా నిర్వహించామని అధికారులు తెలిపారు. స్థానికులు, స్కూల్ విద్యార్థులు కూడా వాలంటీర్గా పాల్గొని స్వచ్ఛత పథకానికి అవకాశమందించినందుకు సర్పంచ్కి, అధికారులు వందనం తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ తల్లిదండ్రులను గురువులను గౌరవించాలి

విశ్రాంతి హెల్త్ సూపర్వైజర్ డి ఎస్ రాజు







**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలుగుతూ తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని విశ్రాంత హెల్త్ సూపర్వైజర్ డి ఎస్ రాజు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదమకవరం కు చెందిన ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ తన తండ్రి, రిటైర్డ్ హెల్త్ సూపర్వైజర్ డిఎస్ రాజు 87వ జన్మదిన వేడుకలను మండలంలోని కొమ్మిక పంచాయతీ బొర్రంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు నోట్ పుస్తకాలు స్వీట్లు పంచగా చిన్నారులంతా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపటంతో ఎంతో సంతోషంగా ఫీల్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయుడు భాస్కర్, ఎస్ఎస్ఎఫ్ కన్వీనర్ శ్రీదేవి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# మర్రిపాలెంలో క్లాప్ మిత్రలకు శిక్షణా కార్యక్రమం




**నాతవరం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం వైడి.పేట పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లాప్ మిత్రలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ చెత్త సేకరించడంలో తడి, పొడి వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్లాప్ మిత్రలతో కలిసి పాఠశాలలు, వీధులతో పాటు ప్రభుత్వ భవనాల వద్ద శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ కే.మూర్తిబాబు, పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, సర్పంచ్ మంకు రమణమ్మ, మంకు సాంబమూర్తి, గవిరెడ్డి త్రినాథ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి దీపోత్సవం మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్...







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోని సిద్ది రామేశ్వర దేవాలయంలో కోటి దీపోత్సవం సందర్భంగా జరిగిన మహెూత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో కలెక్టర్ గారికి ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపోత్సవం లో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ పరిసరాలు, భక్తుల సౌకర్యాలు, నిర్వహణ అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. కోటీ దీపోత్సవం సందర్భంగా ఆలయంలో దీపాల వెలుగులతో విశేషమైన వాతావరణం నెలకొంది.

# సర్దార్' కాంస్య విగ్రహ ఏర్పాటు శుభపరిణామం : ప్రత్తిపాటి

ఉక్కు మనిషి భారతావనికి, భావితరాలకు చేసిన సేవలు నేటితరానికి తెలియాలి.

పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట నవంబర్ 21( అఖండ భూమి న్యూస్ ):** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పట్టణంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు పూనుకోవడం శుభపరిణామమని, 560 సంస్థానాల విలీనంతో భారత్ ను ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా మార్చిన ఘనత పటేల్ కే దక్కుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలో నియోజకవర్గ బీజేపీ శ్రేణులు సహకారంతో ఏర్పాటు చేయనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అక్కడే ఉన్న మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రను కూటమిశ్రేణులతో కలిసి ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం విలేకరులతో మాట్లాడారు. వల్లభాయ్ పటేల్ భిన్నత్వంలో ఏకత్వానికి విశేష కృషి చేశారని, దేశం కోసం, భావితరాల భవిత కోసం కృషి చేసిన మహానీయుల్లో ఆయనది అగ్రస్థానమన్నారు. భారతావని నిర్మాణంలో ఆయనపాత్ర ఎంతో ఉందన్నారు. అటువంటి వారికి నివాళిగా వారి సేవల్ని స్మరించుకుంటూ నేటి తరాలకు వారి గొప్పతనం తెలియచేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో భాగంగా కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి తిరంగా యాత్రలో కిలోమీటర్ పైగా నడిచారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు , జిల్లా అధ్యక్షులు టీడీపీ ఏలూరి శశి కుమార్ , జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణచంద్రరావు, శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలోప్రజాదర్బార్ కు విశేష స్పందన...

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా దర్బార్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ....





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులువ్యాఖ్యానించారు.శుక్రవారం జగ్గంపేట క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు హాజరై వినతులు, పిర్యాదులు అందజేశారు. అందరి సమస్యలు ఓపికగా వింటూ ఎమ్మెల్యే వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానన్నారు. ప్రజా దర్బార్ వేదికను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం20 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట కార్యాలయంలో ప్రతి శు క్రవారం ప్రజ సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర టీం ద్వారా నియమించి ఎప్పటికప్పుడు జగ్గంపేట నియోజవర్గ సమస్యలు ప్రభుత్వానికి నివేద ఇస్తారని అన్నారుఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కన్నబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, సుంకవిల్లి రాజు, పాండ్రంకి రాంబాబు, అనుకుల శ్రీకాంత్, చింతల రవికాంత్, కంచుమర్తి రాఘవ, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, మారిశెట్టి రాధా, తదితరులు పాల్గొన్నారు.

# కాపు ఉద్యమనేత నల్లా విష్ణుని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు, నవంబర్ 21(అఖండ భూమి న్యూస్):** కాపు ఉద్యమనేత, అమలాపురం మున్సిపాలిటీ మాజీ చైర్మన్, హెూటల్ విష్ణు శ్రీ అధినేత నల్లా విష్ణుని, విష్ణు తనయుడు బిజెపి రాష్ట్ర నాయకుడు నల్లా పవన్ ని అమలాపురంలో మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ కాపుల ఐక్యతకు విశేషమైన కృషి చేసిన వ్యక్తి నల్లా విష్ణు అని, కుల మతాలకతీతంగా, అన్ని సామాజిక వర్గాల వారిని కలుపుకుపోయే గుణం కాపులకు మాత్రమే ఉందని ఆయన అన్నారు.నల్లా, డాక్టర్ చల్లా కలిసి కాపు సంఘాల గురించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి సాయిబాబా, వాసంశెట్టి సాయిబాబా, కొండ్రెడ్డి శ్రీనివాసు, సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు), ఎరుకొండ గణేష్,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 22-11-2025

# రోలుగుంట లో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతి.

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ.

జిల్లా అధ్యక్షులు పాంగి నాగేష్




**కొయ్యూరు (పాడేరు) అల్లూరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అల్లూరిసీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దారకొండ పంచాయితి రోలుగుంట గ్రామంలో పివిటిజి గ్రామంలో సుమారు 25 కుటుంబాలు 160 మంది జనభా కలిగి ఉన్నారు 5సం" పిల్లలు 20 మంది ఉన్నా గ్రామంలో మినీ అంగన్వాడి కేంద్రం, టీచర్ ను నియమించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు పాంగి నాగేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ : అంగన్వాడి కేంద్రం సుమారు కిలోమీటర్ దూరం ఉండటం వలన చిన్న గంగవరం వాగు దాటి వెళ్లవలసిన పరిస్థితి వస్తుంది, వర్షాకాలం అయితే నరకం చూస్తున్నాం పిల్లలకు ఫ్రీ స్కూల్ ఆట అందక దూరం కావడంతో పిల్లలు ఇల్లుల వద్దనే ఉంటున్నారని, తల్లితండ్రుల పనులకు వెళ్లిన సమయంలో తమ పిల్లలను పనులకు వెంట వేసుకొని వెళ్ళవలసి వస్తుంది. ఆ గ్రామంలో చదువుకున్న నిరుద్యోగులు చాలామంది ఉన్నారని రోలుగుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేసి ఒక టీచర్ని నియమించి 20 మంది చిన్న పిల్లలకు అందుబాటులో దగ్గరగా అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేసి చిన్నపిల్లలకు పోష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి లికిత పూర్వకంగా లెటర్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కిలో బలరాం, డి జయరాం తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# గిరిజన మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట మత్స్య సంపద యోజన పథకాన్ని వినియోగించుకొని పురోగతి సాధించండి : జిల్లా అధికారి డా. శ్రీనివాసరావు సూచన




**రంపచోడవరం, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో గల గిరిజన మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు మత్స్య సంపద యోజన పథకం గొప్ప వరమని జిల్లా మత్య శాఖ అధికారి డా. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం రంపచోడవరం మత్య శాఖ కార్యాలయం వద్ద ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్యశాఖ అభివృద్ధి అధికారి ఏ. అనిల్‌కుమార్ అధ్యక్షత వహించారు.

**ఈ సందర్భంగా డా. శ్రీనివాసరావు మాట్లాడుతూ**

గిరిజన మత్స్య సొసైటీలను స్వయం సమృద్ధి దిశగా నడిపించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో మత్స్య సంపద యోజన ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుందని తెలిపారు. మత్స్యకార కుటుంబాల అభివృద్ధి కోసం 90% సబ్సిడీపై వలలు, పడవల నిర్వహణ కోసం అవసరమైన సామగ్రి, అలాగే మత్స్య వేటకు దోహదపడే మోటార్ బైకులను కూడా సబ్సిడీ ద్వారా అందజేస్తున్నామని వివరించారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసాయం, సాంకేతిక శిక్షణ, పథకాల లబ్ధి ద్వారా తమ జీవితాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. సహకార సంఘాలు బలోపేతం కావడానికి సభ్యులు క్రమం తప్పకుండా సొసైటీ సమావేశాల్లో పాల్గొని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార కుటుంబాలకు అవగాహన పుస్తకాలు, దరఖాస్తు పత్రాలు, మార్గదర్శకాలు పంపిణీ చేయగా కార్యక్రమంలో పలువురు మత్స్య శాఖ సిబ్బంది, గిరిజన మత్స్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెముడులంకలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ.





**ఆలమూరు, నవంబర్ 21(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం వద్ద అయ్యప్ప స్వామి పడిపూజ ఎంతో వైభవంగా జరిగింది. ఆ గ్రామానికి చెందిన కూసు శ్రీనివాస్ గురు స్వామి పీఠం స్వాములు అంతా కలిసి ఈ పడిపూజను నిర్వహించారు. తొమ్మిది అయ్యప్ప విగ్రహాలను తీసుకొచ్చి పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. చొప్పెల్ల శివాలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో పూజాది అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. లంక గ్రామాల్లో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బడుగువానిలంక గ్రామానికి చెందిన కొమ్ముల శివ స్వామి భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పీఠాలకు చెందిన గురుస్వాములు గారపాటి శివన్నారాయణ స్వామి, పడాల వెంకటేశ్వరరావు స్వామి,బోణం లక్ష్మణ స్వామి, తమ్మన శ్రీనివాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ శిక్షణ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం

ప్రిన్సిపాల్సు డాక్టర్ చలపతిరావు, భారత నాయక్



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆత్మ రక్షణ శిక్షణ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని అరకు వ్యాలీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చలపతిరావు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ భారత నాయక్ అన్నారు. పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కోర్ఫుక కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు ఇరువురు మున్సిపాలని మర్యాదపూర్వకంగా కలిశారు. డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణ తరగతులు నేర్పించేందుకై ప్రిన్సిపల్స్ తో చర్చించారు. దీంతో ఇరువురు ప్రిన్సిపాల్స్ సానుకూలంగా స్పందించి ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మ రక్షణ శిక్షణ చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాండురాజు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన ప్రిన్సిపాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరాటే ఇన్ స్ట్రక్టర్ వై స్టాలిన్ ఎస్ స్వామి నాగు పిడి జ్యోతి కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే సర్వస్వంగా ప్రసాద్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివి : ప్రత్తిపాటి

గొట్టిపాడులో ప్రభుత్వ భూమిలో రూ.9లక్షలతో సొంత నిధులతో సర్వేయర్ ప్రసాద్ నిర్మించిన పోస్ట్ ఆఫీస్ భవనం ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట మండలం గొట్టిపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్ తన సొంతనిధులతో గొట్టిపాడు గ్రామంలో నిర్మించి ప్రభుత్వానికి అప్పగించిన పోస్ట్ ఆఫీస్ భవనాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే పరమావధిగా ప్రసాద్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో గ్రామస్తులకు మేలు చేయాలనే సదుద్దేశంతో ప్రసాద్ భవనాన్ని నిర్మించడాన్ని ప్రత్తిపాటి అభినందించారు. భవన నిర్మాణానికి అవసరమైన రూ.9 లక్షల్ని ప్రసాద్ ఒక్కడే వెచ్చించడం నిజంగా గ్రామస్తులు గర్వించాల్సిన విషయమన్నారు. అదేవిధంగా గ్రామంలోని హిందూ మరియు క్రైస్తవ శ్మశానవాటికల్లో రూ.1.20 లక్షల వ్యయంతో యద్దనపూడి ప్రసాద్, మరియు లావు ప్రసాద్ సంయుక్తంగా బోర్, స్నానపు షవర్లు ఏర్పాటు చేయడంపై ప్రత్తిపాటి హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, తాళ్లూరి సాంబశివరావు, నాగభైరు ఆంజనేయులు, ఈవూరి బ్రహ్మానందం, నాగభైరు శివరాం , కొత్త మోహనరావు, దండా శ్రీనివాసరావు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు , శివప్రసాద్, గ్రామ నాయకులు తదితరులున్నారు.

# త్రాగునీటి కోసం దాహంతో విలవిలలాడుతున్న నాలుగు నియోజకవర్గాలు సత్యసాయి వాటర్ నిలిచిపోయి 20 రోజులు దాటినా స్పందన శూన్యం, ప్రజల్లో ఆగ్రహం



**గోకవరం, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గత 20 రోజులుగా సత్యసాయి వాటర్ సరఫరా ఆగిపోవడంతో రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం నియోజకవర్గాల్లోని పలు మండలాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల పునరావాస గ్రామాల్లో గోదావరి నీరు అందక తీవ్ర నిరాశ నెలకొంది. పుట్టిన నాటి నుంచి గోదావరి నీరే త్రాగి జీవనం సాగిస్తున్న ప్రజలకు నేడు ఆ నీరు దొరకక 'దాహంతో బ్రతుకు పోరాటం' చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పథకాల పేరుతో పొగడ్తల పారాయణం కొనసాగిస్తుండగా, మరోవైపు త్రాగునీటి వంటి ప్రాథమిక అవసరం కోసం ప్రజలు నడిరోడ్డుపై బకెట్లు, కుండలు పట్టుకుని తిరుగుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణమో అర్థం అవుతోంది. "మాటలు కొండలు, చేతలు సున్నాలు" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రధాన ప్రతిపక్షం కూడా ప్రజా సమస్యల కంటే రాజకీయ ప్రత్యర్థులపై కేసులు వేయడానికే పరిమితమైందన్న గుసగుస జనాల్లో పెరుగుతోంది. ఓటు కోసం ఎన్నికల సమయంలో ఇళ్లకప్పులమీద తిరిగే నాయకులు, ఇప్పుడు నాలుగు నియోజకవర్గాల్లో వేలాదిమంది త్రాగునీటి లేక ఇబ్బందులు పడుతున్నా కనిపించరని జనాలు విరుచుకుపడుతున్నారు.

**పింఛన్ రేషన్ సరిపోతుందా? త్రాగునీరు లేకపోతే ప్రజలు ఎలా బతకాలి?**

"ఇంటింటికి పింఛన్లు, రేషన్ బియ్యం ఇస్తే సరిపోతుందా? ప్రతి మనిషికి రోజుకు కనీసం 3 లీటర్ల త్రాగునీరు అవసరం" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వం మద్యం అమ్మిందని విమర్శించిన వారు, ఈ ప్రభుత్వంలో ప్రైవేటు షాపులకు ప్రాధాన్యం ఇవ్వడం చూసినా, త్రాగునీటి సమస్యను మాత్రం రెండుకళ్లతో మూసుకుపోతున్నారని ప్రజల అభిప్రాయం.

**సత్యసాయి నీరు ఆదా? వ్యసనమా? ఇప్పుడు శాపమా?**

కొన్ని వందల గ్రామాలకు సత్యసాయి నీటిని ప్రత్యామ్నాయంగా అందించి "గోదావరి నీరు మరిచిపోండి" అని అలవాటు చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఆ నీళ్లు కూడా నిలిపేయడంతో ప్రజలే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కృష్ణునిపాలెం కాలనీ ప్రజలు స్థానికంగా లభించే ఉప్పునీరు త్రాగలేక, గోదావరి నీరు ఆశించి కష్టాల్లో మునిగిపోతున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేలా ఒక్క నాయకుడైనా గ్రామంలోకి అడుగుపెట్టలేదన్న వాపోలు వినిపిస్తున్నాయి.

సమస్య చిన్నది కాదు 4 నియోజకవర్గాలు, డజన్ల కొద్ది మండలాల్లో త్రాగునీటి కరువు

1)రంపచోడవరం

2) జగ్గంపేట

3)రాజనగరం

4)పోలవరం నిర్వాసితుల పల్లెలు

ఈ నాలుగు ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు అక్షరాలా నీటి కోసం బతుకు పోరాటం చేస్తున్నారు.

ప్రజలు హెచ్చరిక: త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ఓట్ల తీర్పు వేరేలా ఉంటుంది

**ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు**

ఇంకోసారి అధికార ప్రతిపక్షాల మాటలు నమ్మబోము. త్రాగునీటే జీవితం. దీన్ని విస్మరిస్తే స్థానిక ఎన్నికల్లో మూడో ప్రత్యామ్నాయాన్ని ఎంచుకునే సమయం వచ్చింది." తాగునీటిని చిన్న సమస్యగా కాకుండా ప్రజల ప్రాణ సమస్యగా అధికార %-% ప్రతిపక్షాలు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# వై పాలెం నియోజకవర్గ అభివృద్ధికి.. ఎరిక్షన్ బాబు ప్రతిక్షణం శ్రమిస్తున్నారు

## అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆయనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు

## టీడీపీ సీనియర్ నాయకులు శనగా నారాయణరెడ్డి



**,యర్రగొండపాలెం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల్లోనే యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్బాబు రూ.180 కోట్లకు పైగా నిధులతో సిమెంటు రోడ్లు, తారు రోడ్లు, మంచినీటి బోర్లు, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేశారని, అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయనపై నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ సీనియర్ నాయకులు శనగా నారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్దాలుగా రోడ్లు లేని చెర్లోపల్లి, వెలుగొండ ముంపు గ్రామాలకు, మల్లాపాలెం, గోళ్ల విడిపి గ్రామాలకు రోడ్లు వేయించిన ఘనత ఎరిక్షన్బాబుదేనన్నారు. చెంచు గూడేలలో విద్యుత్ లేని విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లి గూడేలకు విద్యుత్ సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు. ఎస్సీ బాలికల హాస్టళ్లకు మరమ్మతులు చేయించారని తెలిపారు. పెద్దారవీడు మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి గత 25 సంవత్సరాల నుంచి బస్సు సౌకర్యం లేదని, ఆర్టీసీ ఆర్ఎంతో మాట్లాడి ఆ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి చదువుకునే విద్యార్థులకు, ప్రజలకి మేలు చేశారన్నారు. రూ.2.85 కోట్ల వ్యయంతో మరమ్మతు లు చేసి నూతనంగా నిర్మించిన యర్రగొండపాలెం -పుల్లలచెరువు ప్రధాన రహదారి, చాపలమడుగు వరకు నిర్మాణం పూర్తయిన రోడ్డు ఇవన్నీ ఎరిక్షన్బాబు చేయించడం నిజం కాదా అని ప్రశ్నించారు. నియోజక వర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్చు కోలేక ఎరిక్షన్బాబు పై బురద జల్లాలని ప్రయత్నించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎరిక్షన్ బాబుపై చేస్తున్న ఆరోపణలకు ఒక్కటైనా ఆధారం చూపించగలరా అని ప్రశ్నించారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎరిక్షన్బాబు నియోజకవర్గంలో అనారో గ్యంతో బాధపడుతున్న ఎంతోమంది పేద కుటుంబాల కు వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించారని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే తపనతో ఎరిక్షన్బాబు పనిచేస్తున్నారని, రాబోయే మూడున్నరేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తారని, ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఎరిక్షన్బాబుపై దుష్ప్రచారాన్ని ఆపకపోతే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించా రు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, కూటమి ప్రభుత్వానికి రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతుందని తెలిపారు. పింఛన్ల పెంపు, ఏడాదికి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డీఎస్సీ ద్వారా 16వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ, పేదలకు రూ.5కే భోజనం పెట్టేందుకు అన్న క్యాంటీన్ల ఏర్పాటు, రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు ఇవన్నీ 15 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేసిందని నారాయణరెడ్డి పేర్కొన్నారు. వీటిని చూసి వైసీపీ నాయ కులకు మతిపోతుందని, ఏమిచేయాలో తెలియక కూటమి ప్రభుత్వంపై, ఎరిక్షన్బాబుపై పనిగట్టుకుని వసలేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

# యానం నుండి అక్రమంగా తరలిస్తున్న డీజిల్ ట్యాంకర్ ఎ.పి 30 టి.సి 4582 ను ఎదురులంక బ్రిడ్జివద్ద పట్టుకున్న ఐ.పోలవరం పోలీసులు..




**యానం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గంకు సంబంధించిన కొత్త బస్టాండ్ ప్రక్కన ఉన్న నీలియా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో ఎ.పి 30 టి.సి 4582 నెంబర్ గల ట్యాంకరు 8,000 లీటర్ల డీజిల్ ను ట్యాంకర్ లో కొట్టించుకొని పశ్చిమగోదావరి జిల్లా ఆచంటకు అక్రమముగా తరలిస్తుండగా లారీట్యాంకర్ ను ఎదురులంక బ్రిడ్జి వద్ద ఐ.పోలవరం పోలీసులు పట్టుకొని డీజిల్ ట్యాంకర్ సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసిన ఐ. పోలవరం ఎస్సై ఎం.వి.వి రవీంద్రబాబు.

# థీమ్ 5శిక్షణ కార్యక్రమంలో భాగంగా విజువల్లి క్లీన్ విలెజ్- క్లీన్ గ్రీన్




**త్రిపురాంతకం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లోని మేడపి గ్రామ పంచాయతీ నందు ప్రోగ్రాముని త్రిపురాంతకం మండలం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి. రాజకుమార్ ఆధ్వర్యంలో లో శుక్రవారం అన్ని వీధులు, రహదారు, బస్టాండ్, స్కూల్స్, పార్కింగ్ స్థలాలు, అంగనివాడి స్కూల్స్, దేవాలయాలు, చర్చి లు, మసీదులు, వాటర్ ట్యాంక్ ల దగ్గర నీల బావుల దగ్గర, ఊరిలో వున్న అన్ని వీధులు, రోడ్లు, రహదారులు లను 72 మంది గ్రీన్ అంబాసిడర్ ( క్లాప్ మిత్ర ) ల తో అన్ని చెత్త కుప్పలను (హేప్స్)లను నీటుగా తొలగించి అన్ని వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ ను చల్లించటం, నీల ట్యాంక్ లను క్లీనింగ్ చేపించి బ్లీచింగ్ చల్లించటం జరిగింది , ఈ కార్యక్రమం లో గౌరవ ఎంపీడీవో జి రాజ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో మురళి మండలం లోని పి డి ఓ అందరు, సచివాలయం సిబ్బంది, హెల్త్ డిపార్టుమెంటు, ఎస్ జి హెచ్ మెంబెర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు మండలం లోని 72 మంది క్లాప్ మిత్రలు పాల్గొనటం జరిగింది.

# గురుకులం లో వైద్య శిబిరం.



**నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గురుకుల పాఠశాలల్లో శు క్రవారం వైద్య శిబిరం నిర్వహించారు.సత్వర ఆరోగ్యం మరియు సంరక్షణ కొరకు వైద్య సిబ్బంది సచివాలయం ఏ ఎన్ ఎం లు, హెల్త్ సూపర్వైజర్స్ తో పాటు డాక్టర్ మహిళా పోలీస్, . ఏం ఈ ఓ మరియు ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఏ టి డబ్ల్యు ఓ, డాక్టర్, ఎస్సై తో కలిసి పాఠశాలలో ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేసారు. దీని వలన వాట్స్ అప్ గ్రూప్ సహాయం తో స్కూల్ నుండి ఇంటికి వెళ్ళి అనారోగ్యం నకు గురి అయిన స్టూడెంట్ ఆరోగ్యం ను ఎప్పటికప్పుడు పరిశీలన చేయుటకు సత్వర చర్యలు తో ఆరోగ్యం అందించుటకు ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ వేణు తెలిపారు. ఇంటికి వెళ్ళి చదువుకోకుండా జులాయిగా తిరిగే పిల్లలను విద్యా వెల్ఫేర్ అసిస్టెంట్స్ సహాయం తో మరియు మహిళా పోలీస్ విభాగం తోడ్పా టుతో పిల్లవాడు ఇంటి నుండి బడికి వచ్చేలా చేస్తారు. పిల్లాడిని స్కూల్ మరియు బయట కూడా వాడి ఆరోగ్యం మరియు వ్యక్తిగత సంరక్షణతో వారి జీవితానికి మెరుగు దిద్దవచని ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ ఎస్సై షణ్ముఖరావు లు అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో ఏ టి డబ్ల్యు ఓ నాగ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మస్జిద్-ఎ-ఉమర్ బిన్ ఖత్తాబ్‌లో జుమా ఖుత్బా పొరుగువారి హక్కులపై జమాఅతే ఇస్లామీ హింద్ అవగాహన



**యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** జమాఅతె ఇస్లామీ హింద్ (%జీ×ఎ%) ఆధ్వర్యంలో నవంబర్ 21 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పొరుగువారి హక్కుల ఉద్యమంలో భాగంగా, యర్రగొండపాలెం యూనిట్ శుక్రవారం మస్జిద్-ఎ-ఉమర్ బిన్ ఖత్తాబ్‌లో ప్రత్యేక జుమా ఖుత్బా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జుమా ప్రసంగం చేసిన జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యుడు అబ్దుల్ గఫ్ఫార్ మాట్లాడుతూ, ఇస్లాం ధర్మం పొరుగువారి హక్కులకు అత్యున్నత స్థానం ఇస్తుందని వివరించారు. మతం, కులం, వర్గం ఏదైనా కావొచ్చు కానీ, ప్రతి వ్యక్తి తన పొరుగువారిపై ప్రేమ, కరుణ, సహానుభూతి చూపాలని హదీసులు, ఖుర్ఆన్ వాక్యాలతో వివరించారు. ప్రవక్త ముహమ్మద్ ? కు జిబ్రీల్ (అలైహిస్సలం) పలుమార్లు పొరుగువారి హక్కుల గురించి సలహా ఇచ్చిన సందర్భాన్ని గుర్తుచేసిన ఆయన, "వారు వారసుల్లా పరిగణించబడతారని భావించేంతగా పొరుగువారి హక్కులను ఇస్లాం ప్రాముఖ్యతనిచ్చింది" అని వెల్లడించారు. అలాగే, "ఒక ముస్లిం పొరుగువాడు ఆకలితో ఉన్నప్పుడు తాను తృప్తిగా నిద్రపోవడం నిజమైన విశ్వాసానికి విరుద్ధం" అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు, సహకారం, సౌహార్దం పెంపొందించేలా ప్రతి వ్యక్తి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక %జీ×ఎ% ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ ఉద్యమం సమాజంలో శాంతి, సౌహార్దం, సహజీవన స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పర్యటనలు, అవగాహన సదస్సులు, పాంఫ్లెట్‌లు పంపిణీ, పొరుగువారి సమావేశాలు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమం ముగింపులో యర్రగొండపాలెం ప్రాంత ప్రజల ఐక్యత, శాంతి, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# రాచపల్లిలో గంగాలమ్మ తల్లి కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న ముదునూరి





**ప్రత్తిపాడు, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రజల్లో ఐక్యతను పెంపొందించడానికి వనభోజనాలు దోహదం చేస్తాయని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో సారిపల్లి వారి గంగాలమ్మ తల్లి కార్తీక వన సమారాధనలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మురళీ రాజు ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వన సమారాధనలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.తమ ట్రస్ట్ తరఫున ఆలయ కమిటీకి అన్నదానానికి రూ. 5 వేలు విరాళం అందించారు.ఈ సందర్భంగా మురళీ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్న సమారాధనలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.ఇటువంటి వేడుకలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో ఐక్యత నెలకొంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్,రాచపల్లి గ్రామ సర్పంచ్ సారిపల్లి లోవలక్ష్మి,గంగరాజు,ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి నానిబాబు,ఒమ్మి వెంకటరమణ,గొర్రెల రాంబాబు,నార్పిరెడ్డి వీరబాబు,ద్రాక్షరపు సత్తిబాబు,సామన శివాజీ,ఎంపీటీసీ నానిపల్లి చంటి,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,గంగాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్వారీ మాఫియా బెదిరింపులు దిరిసినపల్లి కుటుంబానికి గ్రామ బహిష్కరణ! ఐటీడీఏలో ఫిర్యాదు చేసినందుకు శిక్షలా వ్యవహారమా? ం అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్





| అర్జీ రశీదు | PGRS - Collectorate Monday Alluri Seetharama Raju | | |
|---|---|---|---|
| Grievance No | ASR20251121969 | అర్జీ నమోదు తేదీ | 21-11-2025 |
| అర్జీ విభాగము | Mines And Geology-->Mineral Concession Application Processing->Mining Plan Not Approved By Ddmg | | |
| పేరు | BALLEM GANGABHAVANI | ఫోను | 9346457110 |
| జిల్లా | Alluri Seetharama Raju | మండలము | Rampachodavaram |
| సచివాలయము | FOULKSPETA-(R), 10490679 | ప్రస్తుత నివాసం | 10490679, 10490679, FOULKSPETA-(R), 10490679, Rampachodavaram, Alluri Seetharama Raju |
| పరిష్కరించు అధికారి | District Mines And Geology Officer - Alluri Seetharama Raju | | |
| గడువు | 15 Day(s) | పరిష్కరించు గడువు తేదీ | 06-12-2025 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | Collector & District Magistrate,Alluri Seetharama Raju | | |
| గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోను చేసి Grievance No చెప్పగలరు. | | | |

**రంపచోడవరం, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం నర్సాపురం మెటల్ క్వారీ కారణంగా నరసాపురం, దిరిసినపల్లి గ్రామాల్లో జరుగుతున్న విస్తృత నష్టాలపై బాధిత గ్రామస్తులు ఐటీడీఏ పీవో కార్యాలయంలో పలువురు రోజుల కిందట ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే, అదే ఫిర్యాదు చేసినందుకు ప్రతీకార చర్యగా ం క్వారీ నిర్వాహకులతో కుమ్మక్కైన కొంతమంది వ్యక్తులు దిరిసినపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని మరియు ఆమె కుటుంబాన్ని గ్రామబహిష్కరణ చేయటం కలకలం రేపింది. ఈ విషయాన్ని శుక్రవారం పాడేరు కలెక్టర్ గ్రీవెన్స్ వద్ద అధికారులకు ఫిర్యాదు చేసినట్టు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.

"ఆదివాసులు నోరు తెరిస్తే శిక్షిస్తారా?" ం కుంజా శ్రీను ఆగ్రహం కుంజా శ్రీను మాట్లాడుతూ క్వారీని నాన్ ట్రైబల్స్ బినామీ పేర్లతో అక్రమంగా నిర్వహిస్తున్నారని, ఆదివాసులు తమ నష్టాల గురించి ప్రభుత్వానికి చెప్పకుండా అడ్డుకోవడానికి కొంతమందిని మద్యం, డబ్బు ఇచ్చి వశపరచుకుంటున్నారని, క్వారీ వల్ల నష్టపోతున్న కుటుంబాలను ఒంటరిగానే కాకుండా గ్రామం నుండే బయటికి తోసేయడం అత్యంత దారుణమని తీవ్రంగా విమర్శించారు. "ప్రజా సమస్యను అధికారులు చూడకుండా, క్వారీ నిర్వహణదారులతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకుని ప్రజలపై మోసం చేస్తున్నారు. నష్టపోతున్న ఆదివాసులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ం క్వారీ మాఫియా చేతుల్లో బందీలాగా మారింది" అని ఆయన మండిపడ్డారు. 8 నెలలుగా న్యాయం కోసం పోరాటం ం కానీ స్పందన లేకపోవడం ప్రజల్లో ఆగ్రహం ఆదివాసి సంక్షేమ పరిషత్ గత 8 నెలలుగా బాధితుల తరఫున పోరాడుతున్నప్పటికీ స్థానిక అధికారులు, మైనింగ్ ళ క్వారీ లైసెన్సింగ్ విభాగంఎవరూ ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోలేదని ఆరోపించారు.

"ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ం పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదు" అని కుంజా శ్రీను హెచ్చరించారు.

కుంజా శ్రీను అధికారుల ముందు ఈ కింది డిమాండ్లు ఉంచారు

1) దిరిసినపల్లి ం నరసాపురం మెటల్ క్వారీపై వెంటనే విచారణ
2) క్వారీ వల్ల నష్టం జరిగిన కుటుంబాలకు పరిహారం
3) బల్లెం గంగాభవాని కుటుంబంపై గ్రామ బహిష్కరణ చేసిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు
4) బాధిత కుటుంబానికి రక్షణ మరియు తిరిగి గ్రామంలో స్థానం కల్పించుట
5) స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై విచారణ

కలెక్టర్ గ్రీవెన్స్ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, బల్లెం గంగాభవాని, పోడియం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతం రచించి 150 సం" పూర్తయిన సందర్భంగా సామూహిక వందేమాతర గీతాలాపన








**బెల్లంపల్లి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో మెయిన్ బజార్ వద్ద సామూహిక వందేమాతరం గీతాలాపన గేయం ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమాజీ,సామూహిక వందేమాతరం కార్యక్రమ జిల్లా సహ ఇంచార్జ్ పులగం తిరుపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతట జరుగుతున్న సామూహిక వందేమాతరం గీతలాపన చేయడం జరిగిందన్నారు.ఆనాడు బ్రిటిష్ వాళ్లని వెళ్లగొట్టడానికి ఈ వందేమాతర గీతం అందరిలో స్ఫూర్తినిచ్చిందన్నారు. ధైర్యాన్ని నింపింది.ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు పట్టణ ప్రజలు పాల్గొనడం సంతోషకరమని వారు అన్నారు.అలాగే నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం సుభిక్షంగా ఉందని, మన దేశం ఆర్థికపరంగా ముందుకు వెళ్లాలంటే స్వదేశీ వస్తువులనే కొని మన జిడిపిని పెంపొందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల ,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ మాజీ కౌన్సిలర్ రాజు లాల్ యాదవ్ సీనియర్ నాయకులు మద్దర్ల శ్రీనివాస్ కోయల్కర్ గోవర్ధన్ జిదుల రాములు పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్ షేక్ గౌస్ బాబా ఎర్రోజు శ్రీనివాస్ కోదాటి కళావతి గర్రెపల్లీ రాకేష్ గంపల చంద్ర మొగిలి మరియు వ్యాపారవేత్తలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

# అంతరాష్ట్ర దొంగ నోట్ల తయారీ, చలామణి చేసిన ముఠాలోని ఒకరిపై పిడియాక్ట్ అమలు

దొంగ నోట్ల తయారీ, చలామణి చేసిన రెండు కేసుల్లో నిందితుడికి నిర్బంధ ఉత్తర్వులు..

ఒక సంవత్సర కాలం పాటు బెయిల్ లేకుండా జైలుకే పరిమితం..

తరచూ నేరాలకు పాల్పడుతున్న వారికి పి.డి యాక్ట్ తప్పదు..

జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ పిఎస్ పరిధిలోని వైన్స్‌లో రెండు నకిలీ రూ 500 నోట్లు వినియోగించిన ఘటనపై మేకల అఖిల్ చేసిన ఫిర్యాదు ఆధారంగా సి ఆర్ నెంబర్ .551/2025, యు/ఎస్179, 318(4) బి.ఎన్.ఎస్. కేసు నమోదు చేశారు. ఈ కేసును దర్యాప్తు చేసిన జిల్లా పోలీసులు తెలంగాణ, వెస్ట్ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 8 మంది నిందితులను 11.10.2025 నాడు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ప్రధాన నిందితుడు కరెన్సీ కాట్ని ఏ లఖన్ కుమార్ దుబే (33) మధ్యప్రదేశ్ రాష్ట్రం, ఇట్టి నిందితునిపై కామారెడ్డి మరియు కోల్‌కతాలో కూడా కేసులు నమోదు అయినవి. ప్రస్తుతం ఇతను నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పి.డి యాక్ట్ ఉత్తర్వులను, కామారెడ్డి పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి, హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు శుక్రవారం జైలులో ఉన్న నిందితునికి అధికారికంగా అందజేశారు. ఈ నిందితుడు ఫేక్ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, అనిశ్చితిని సృష్టిస్తూ, సమాజ అశాంతి నెలకొల్పుతున్న నేపథ్యంలో, తిరిగి శాంతి, భద్రతను పునరుద్ధరించాలనే ఉద్దేశ్యంతో పిడి యాక్ట్‌ను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ప్రకారం నిందితుడు ఒక సంవత్సరం వరకు నిర్బంధంలో ఉండే అవకాశం ఉంది.

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతు.**

అమాయక ప్రజలను మోసం చేసి, నేరస్తులు మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అక్రమంగా డబ్బులు సంపాదించేలా తరచూ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు. సమాజంలో అస్థిరత, భయం సృష్టించే వారిని నిర్బంధించేందుకు పిడి యాక్ట్‌ను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. నేరాలు మానుకుని బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని అన్నారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ఎలాంటి వెనుకంజ వేయలేదని అని స్పష్టం చేశారు.

# బెల్లంపల్లలో అభివృద్ధి పేరుతో జరుగుతున్నవిద్వాంసాన్ని నిలిపివేయాలి






**బెల్లంపల్లి నవంబర్ 21(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న విద్వాంసాన్ని నిలిపివేయాలని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కలపత్రాలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా సంకె రవి సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,గుమసా అశోక్ సీపీఎం బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి మాట్లాడుతూ...బెల్లంపల్లిలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంషాన్ని నిలిపివెయ్యాలని,చిరు వ్యాపారులను రోడ్డు పాలు చెయ్యడం మానుకోవాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ బహిర్గతం చెయ్యాలి అభివృద్ధి కోసం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చెయ్యాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తు, పునరావాసం కల్పించాలి. సిపిఎం డిమాండ్ బెల్లంపల్లి పట్టణం,రోడ్డు వెడల్పుల పేరుతో ప్రభుత్వ అధికారులు చిరు వ్యాపారుల,చికెన్,మటన్, చేపల,టేలాల,కూరగాయల, పండ్ల,పూల,టిఫిన్,టీ,కిరాణా,తోపుడు బండ్ల, దుకాణాలను కూల్చి వెయ్యడం, తొలగించడం జరిగింది.మరి కొన్ని ప్రాంతాల్లో దుకాణాలను, ఇండ్లను కూల్చివెయ్యడం కోసం గోడలకు నోటీసులు అంటించడం మార్కింగ్ పెట్టడం జరిగింది.అభివృద్ధి,రోడ్డు వెడల్పు పేరుతో దౌర్జన్యంగ కూల్చి వేతలతో, తొలగింపులతో వేలాది మంది జీవనోపాధి దెబ్బతిని,ఇండ్లు పోయి రోడ్డు పాలు కావడం జరుగుతుంది.బ్యాంక్ ల నుంచి అప్పులు తీసుకొని వ్యాపారాలు చేస్తున్నవాళ్ళు నేడు కిస్తీలు చెల్లించలేక,కుటుంబాలను పోసించుకొలేని దుస్థితిలో మానసిక ఆందోళనలకు గురౌతున్నారు.ఎప్పుడు ఎం జరుగుద్దో,ఎవ్వరు రోడ్డు పాలౌతారోనని భయాందోళనలతో ఉన్నారు.ఈ ప్రాంతాల్లో సిపిఎం నాయకత్వం పర్యటించగా బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. నష్టపరిహారం,పునరావాసం ఉసెలేదు. ప్రభుత్వ,అధికారుల కూల్చివేతలు 2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా జరుగుతున్నాయి.తక్షణమే కూల్చివేతలు నిలిపివేస్తూ,నష్టపోయిన బాధితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం రెండింతలు నష్టపరిహారం ఇస్తు,పునరావాసం కల్పించాలని,పట్టణ అభివృద్ధికి చెందిన మాస్టర్ ప్లాన్ ను బహిర్గతం చెసి, అఖిల పక్ష సమావేశం నిర్వహించి చర్చించి నిర్ణయాలు చెయ్యలని సిపిఎం బెల్లంపల్లి ఏరియా,పట్టణ కమిటీలు డిమాండ్ చేస్తున్నాయన్నారు అభివృద్ధి ఆటంకాలకు కారకులెవ్వరు? పాలకుల తప్పుడు విధానాలు,ప్రజా ప్రతినిధుల సొంత లాభాలు, అవకాశవాదంతో సింగరేణి సంస్థలొని అనేక బొగ్గు బావులు,వివిధ డిపార్ట్ మెంట్లు,ఫవర్ హౌజ్ మూసివెయ్యబడ్డాయి 1994 ప్రాంతంలో లక్షకు పైగా జనాభాతో కళకళలాడిన బెల్లంపల్లి పట్టణం కొత్త బావులు, పరిశ్రమలు రాకపోవడంతో ఇక్కడ భవిష్యత్తు లేకా ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోగా నేడు 55 వేల జనాభాకు తగ్గిపోయింది.30 సం"రాలుగా సుమారు రూ: 200 కోట్లకుపైగా డబ్బులతో జరిగిన అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదు.దీనికి టీడీపీ,కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు,ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.గతంలో రోడ్డు వెడల్పు పేరుతో కూల్చివేతలు,తొలగింపులు చేసి ప్రజల,వ్యాపారుల బ్రతుకు దెరువును రొడ్డుపాలు చేశారు.మళ్ళీ నేడు అదే పని చేస్తున్నారు.అభివృద్ధి పేరుతో ప్రజా ప్రతినిధులు,అధికారులు,దళారులు జేబులు నింపుకుంటున్నారు తప్ప పట్టణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనె చందంగా ఉన్నది. జీవనోపాధిని దెబ్బ తీయడం కాదు.అభివృద్ధికి,బ్రతుకు దెరువుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలి. నూతన భూగర్భ బొగ్గు బావులను ప్రారంభించాలి.సేకరించిన 100 ఎకరాల ప్రభుత్వ భూమిలో నూతన పరిశ్రమలను,మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ ను,బస్ డిపో, వ్యవసాయ అనుబంధ,స్వయం ఉపాధి కల్పన కోసం కుటీర పరిశ్రమలు ఏర్పాటు,ప్రభుత్వ భూముల రక్షణ,ప్రయాణాల సౌకర్యం కోసం అన్ని సూపర్ పాస్ట్ రైళ్ళను ఆపాలి. ఇంజనీరింగ్,లా,నర్సింగ్,పీజీ కాలేజీలను, హాస్టళ్లను,100 పడకల ఆసుపత్రిలో సరిపడ స్పెషలిస్ట్ డాక్టర్లను,ల్యాబ్,రోగ నిర్ధారణ పరికరాలను,టెక్నీషన్లను, సిబ్బందిని,కార్మికులను నియమించాలని, అభివృద్ధి పేరుతో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులకు,అధికారులకు సిపిఎం బెల్లంపల్లి ఏరియా,పట్టణ కమిటీ తెలియ జేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కనికరపు అశోక్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,సామల ఉమారాణి,దాగం రాజారాం జిల్లా కమిటీ సభ్యులు,బెల్లంపల్లి పట్టణ నాయకులు చల్లూరి దేవదాస్,దాగం శ్రీకాంత్,దుర్గం సజ్జివన్,దాసరి రాజేశ్వరి,రాతిపెల్లి నగేష్, బొండ్ల సరిత,పాయిరాల రాములు,కుంద నవీన్,ఎల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు...

# కూటమి ప్రభుత్వం లో విద్యకు అధిక ప్రాధాన్యత

టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** విద్య రంగం బలోపేతానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు అన్నారు. శుక్రవారం మండలంలో ఢీకొత్తూరు, బి కొత్తూరు గ్రామాల్లో నూతన పాఠశాల భవనాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు, విద్య కమిటీ చైర్మన్ బొడ్డు దాలీడు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా తోట దొరబాబు మాట్లాడుతూ 8 డబ్ల్యు ఇడి నిధులు ఒక్కొక్క పాఠశాలకు 13 లక్షల 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కోటని ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దీనిలో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్ ప్రయాణం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తల్లికి వందనం మెగా డీఎస్సీ అన్నదాత సుఖీభవ ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలోని ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి మరింత కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ డైరెక్టర్ కూనిశెట్టి జోగారావు వార్డు నెంబర్లు కుడుముల లక్ష్మణ్ యూనిట్ ఇన్చార్జ్ పూనిశెట్టి సత్తిబాబు మాజీ సర్పంచ్ రాజబాబు కూలిసెట్ అప్పారావు సాగరి లవ రాజు కీర్తి కుమార్ బూధ రాళ్ల పండు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి యువనాయకులు నెమలిపురి.సురేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఏరీక్షణ బాబు

ఘనంగా నెమలిపులి సురేష్ పుట్టినరోజు వేడుకలు





**యర్రగొండపాలెం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మిట్టపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెమలిపురి. సురేష్, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఎరిక్షన్ బాబు చేతుల మీదగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎరిక్షన్ బాబు నెమలిపురి సురేష్ కేక్ కట్ చేసి అధికారులకు నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. నెమలపూరి. సురేష్ ని టిడిపి నాయకులు పూలమాలలతో సత్కరించారు. అంతేకాకుండా అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఎరిక్షన్ బాబు కీ వీరాభిమాని, అందరిని ఆప్యాయంగా పలకరించే మంచి వ్యక్తి, స్నేహ శైలి, మొదటి నుండి తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వ్యక్తి, ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు వెంట ఉండి అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఫ్లెక్సీలు కడుతూ తెలుగుదేశం పార్టీ జెండాను ప్రాణంగా భావిస్తున్న నెమలిపురి సురేష్ అన్న కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్యాల.వెంగళ్ రెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్ కేశనపల్లి మల్లికార్జున, టిడిపి సీనియర్ నాయకులు శెనగ నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, వేగినాటి శీను, మంత్రు నాయక్, ఎంపీటీసీ గుమ్మ ఎల్లయ్య, చేదురి. కిషోర్, దొంత వెంకటరావు , చెవుల అంజయ్య, టిడిపి నాయకులు అధికారులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం వారోత్సవాల పోటీల్లో రాణించిన బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థులు



**యర్రగొండపాలెం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** 58 వ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా ఎర్రగొండపాలెం గ్రంధాలయం శాఖ వారు నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు పలు రకాల అంశాలపై నర్వహించిన పోటీల్లో ఎర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను చూపి విజేతలుగా నిలిచారని బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ( కె.పి) తెలిపారు. శుక్రవారం స్థానిక గ్రంధాలయంలో లో బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గా మండల విద్యాశాఖాధికారులు పి.ఆంజనేయులు,మల్లునాయక్ హాజరై బహుమతులు అందజేశారు. బ్రిలియంట్ హైస్కూలు కు చెందిన దివ్యశ్రీ అనే విద్యార్థిని వ్యాస రచన పోటీల్లో ప్రథమ స్థానం, డిబేట్ లో ద్వితీయ స్థానం, కుసుమ శివాని అనే విద్యార్థిని,చిత్రలేఖనం లో స్వాతి అనే విద్యార్థిని ప్రథమ స్థానం, సునీత అనే విద్యార్థిని కి తృతీయ స్థానం పొందారని అన్నారు. కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఝాన్సీ,డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ప్రదీప్ ,సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ కు చెందిన మరియబాబు ఉపాధ్యాయులు నానా.నాగేశ్వరరావు, సురేష్ బాబు,మురళిపాల్గొన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులను కరస్పాండెంట్ కె.పి , ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రజల కోసం ప్రజలతోనే ప్రజాదర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**యర్రగొండపాలెం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్బంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస రావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తీరిగ్గా విధులకు వస్తున్న సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఉద్యోగులు.

షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ తీరుపై ప్రజల మండిపాటు

పది దాటినా పత్తా లేని అధికారులు.



**షాద్ నగర్/ఫరూక్ నగర్,నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఉదయం 10 దాటిన సంబంధిత ఉద్యోగస్తులు ఉద్యోగాలకు రావడంలేదని ప్రభుత్వ సేవల కోసం వస్తున్న ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని షాద్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉదయం 10 దాటిన రిజిస్ట్రేషన్ అధికారితో పాటు సంబంధిత సిబ్బంది కూడా ఎవరు హాజరు కాకపోవడం కార్యాలయం మొత్తం కుర్చీలు ఖాళీగా కనపడటం చూసి ప్రజలు విసుగు చెందుతున్నారు.సకలానికి ఉద్యోగానికి రాకుండా ఇలా కాలయాపన చేస్తూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఉద్యోగస్తులు ఆలస్యంగా రావడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఉదయం 10 దాటిన కనీసం కార్యాలయంలో జవాబు ఇచ్చేవారు కూడా కరువయ్యారని ఇలా ప్రభుత్వ ఉద్యోగాలను గాలికి వదిలేసి జీతాలు తీసుకుంటున్న ఉద్యోగస్తులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న విషయం తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. మరి వీళ్ళకు చెప్పేది ఎవరు..? మీరే ఆలోచించండి..? రోజు ప్రహసనంగా మారుతున్న ఈ తాతంగంపై ఉన్నతాధికారులు దృష్టిచారించాల్సిన అవసరం ఉంది సకాలంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన అవసరం ఉంది...

## హరీష్ రావు ను పరమశించిన క్యామ....



**హైదరాబాద్ నవంబర్ 21.(అఖండభూమి న్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పితృమూర్తి సత్యనారాయణ రావు మరణించిన విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరా రెడ్డి తో కలిసి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం హైద్రాబాద్ లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి, పరామర్శించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు....

## మారుమూల అటవీ ప్రాంతాలల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబలకు పోలీస్ ఆధ్వర్యంలో దుపట్ల పంపిణి

### స్థానిక ప్రజల సంక్షేమం,భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటాం: మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్







**బెల్లంపల్లి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల బెల్లంపల్లి రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మారుమూల ప్రాంత గిరిజన వృద్ధులకు పోలీసుల ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల వృద్ధులకు చలి నుండి రక్షణ కల్పించేందుకు బెల్లంపల్లి రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నెన్నెల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్జీ అనే మారుమూల గ్రామంలో అమెరికాలో ఉన్న గుడిమల్ల మమత సహకారంతో 150 రగ్గు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ హాజరు అయ్యి దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా డీసీపీ మాట్లాడుతూ...చలి తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో,వారికి రక్షణ కల్పించేందుకు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్ అధికారులు స్వయంగా గిరిజన గ్రామాలను సందర్శించి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలుసుకొని,స్థానిక ప్రజల సంక్షేమం,భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని,ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా కొనసాగుతాయని డీసీపీ తెలిపారు.ప్రజల అండతో పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుందని,సామాజిక సేవలో పోలీసులు ఎప్పుడూ ముందుంటారని వారు పేర్కొన్నారు.ఈ సందర్బంగా దుప్పట్లను డొనేట్ చేసిన అమెరికాకు చెందిన గుడిమల్ల మమతను డీసీపీ మంచిర్యాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ సిహేచ్ హనోక్,నెన్నెల్ ఎస్ఐ ప్రసాద్ అలాగే నెన్నెల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ యువజన నాయకులు...





**నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రియాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గంధమల్ల వినోద్, దుంప రాజు, వనం రవిలు శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఆత్మకూర్ ఎం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

## స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన బిజెపి నాయకులు సతీష్



**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం బలిఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు శుక్రవారం బిజెపి సీనియర్ నాయకులు అడిగర్ల సతీష్ పాఠశాల సిబ్బందితో కలిసి ఉచితంగా స్టడీ మెటీరియల్ నమూనా ప్రశ్నాపత్రాలను అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నాతవరం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఉచిత గ్యాస్ కనెక్షన్



**నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** రేషన్ కార్డులో ఉన్న సభ్యులు ఇంతకుముందు గ్యాస్ కనెక్షన్ పొందకుంటే వారికి ఉచితంగా ఈ పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. మీకు దగ్గరలో ఉన్న గ్యాస్ ఏజెన్సీ దగ్గరకు వెళ్ళి అప్లై చేసుకోండి... కావలసిన పత్రాలు' రేషన్ కార్డు ' ఆధార్ కార్డు (18 ఇయర్స్ దాటిన కుటుంబ సభ్యులందరివి) ' బ్యాంకు పాసు బుక్ ' ఫోన్ నంబర్ ' 3 పాసు పోర్ట్ సైజు ఫోటోలు సబ్బి కుమార స్వామి %దీప్తీ% నాతవరం మండల పార్టీ అధ్యక్షులు

## 25 కేజీల గంజాయి స్వాధీనం 6 గురు అరెస్టు.

### 2 బైక్ లు,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం.

### కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అక్రమంగా రెండు బైక్ లతో గంజాయి తరలిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి 25 కేజీల గంజాయి పట్టుకున్నట్టు కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.ఈ మేరకు ఎస్ ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం చిడీపాలెం జంక్షన్ వద్ద తమ సిబ్బందితో తనిఖీ చేస్తుండగా ఒరిస్సా రాష్ట్రం, చిత్రకొండ నుండీ కర్ణటకకు గంజాయి నీ రావణా చేస్తున్న ఆరుగురు వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్ల తో వస్తుండగా పట్టుకున్నట్టు ఎస్ ఐ తెలిపారు. వీరి నుండీ 5 మొబైల్ ఫోన్లు, రెండు దిచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నట్టు ఎస్ ఐ తెలిపారు. ఈ తనిఖీ లో హెడ్ కానిస్టేబుల్స్ భాస్కర్, ప్రసన్న కుమార్ పలువురు ఏపీఎస్పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

## అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం అనుమతి సాధించిన ఎంపీ చామల....





**భువనగిరి నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వాళ్ల జనగాం, యాదగిరిగుట్ట పట్టణంతో పాటు వివిధ గ్రామాలను కలిపే రహదారిపై గల రైల్వే గేటు స్థానంలో అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేసిన కృషి ఫలించింది. అనేక సంవత్సరాలుగా ప్రజల డిమాండ్లు దృష్టిలో పెట్టుకొని ఆగస్టు 25న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవకు మరో మారు నవంబర్ 7న మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనులను మంజూరు కోసం అభ్యర్థించారు. ముత్తిరెడ్డిగూడెం రైల్వే అండర్ ప్రాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి, ఆమోదం తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో విద్యార్థులు, వృద్ధులు, ప్రతిరోజు తమ అవసరాల కోసం రైల్వే గేటుకు అటు ఇటుగా నివసిస్తున్న ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని శాశ్వత, సురక్షిత మార్గం ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషిని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరె ప్రశాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఎల్సి నెంబర్ 31 వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కూడా సాధ్యమేనని రైల్వే అధికారులు ధ్రువీకరించారని తెలిపారు. ముత్తిరెడ్డిగూడెం పరిసర ప్రాంత ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకొని రైల్వే శాఖ అత్యంత వేగంగా స్పందించినందుకు ఎంపీ చామలకు కిరణ్ కుమార్ రెడ్డి తరఫున ఆయన రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి ఆమోదం, రోడ్ల మరమ్మతులకు హామీ ఇవ్వడం ద్వారా ప్రజా రవాణా, రక్షణ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పనులు వేగవంతంగా పూర్తయ్యేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు....

## చేనేత కార్మిక సంఘం పోరాట ఫలితమే రుణమాఫీ....





### చేనేత కార్మిక సంఘం నాయకుల వెల్లడి....

### కమిషనర్ కార్యాలయ ముట్టడికి తరలివచ్చిన చేనేత కార్మిక లోకం, స్పందించిన ప్రభుత్వం....

**ఆలేరు నవంబర్ 21.(అఖండభూమి న్యూస్):** చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించి, చేనేత రుణ మాఫీ, నేతన్న భరోసా పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం నాడు హైదరాబాదులోని నాంపల్లిలో గల చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్రంలోని చేనేత కార్మిక సంఘం పెద్ద ఎత్తున తరలివచ్చిందని మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షులు వనం శాంత కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముషం నరహరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుండు వెంకట నర్సు లు చెప్పారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ శైలజ రామయ్య కు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా పథకాలను ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నాను నేటికీ అమలు చేయడంలో ఆలయాపన చేస్తుందని ఆరోపించారు. చేనేత రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అనేకసార్లు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో కమిషనర్ కార్యాలయం చేపట్టామని తెలిపారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించి, నేతన్న భరోసా పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చాప్యం లేకుండా నేతన్న బీమా, ఆర్డి 2 ఖాతాలలో ప్రభుత్వం డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ చేనేత సమస్యల పరిష్కారంతోపాటు చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా అమలుకు వెంటనే చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘం పోరాట ఫలితమే ఈ చర్యలు అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయకుంటే చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు....

## మంత్రి వాసంశెట్టి సుభాష్ కు సవాల్ విసిరిన మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ...



**నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కార్మిక శాఖ మంత్రి సుభాష్ ను వనభోజనాల్లో మాట్లాడిన అంశాలపై చర్చకు సిద్ధమా అని అడిగాను. మీడియా సమావేశంలో సవాల్ చేస్తున్నా.... చర్చ నుండి మీరు తప్పుకుంటే కులానికి క్షమాపణ చెప్పాలి.. మీరు చేసిన ఆరోపణలు వాస్తవం కాదని నిరూపిస్తాను... నిరూపణ చేయకపోతే.. నేను క్షమాపణ చేపుతా.... మీరు చేసిన ఆరోపణలు నిజమని నిరూపణ చేయకపోతే మీరు క్షమాపణ చెప్పాలి.... నా ఛాలెంజ్ ను స్వీకరించండి...వైఎస్ఆర్సిపి పాలనలో ఏం జరిగింది ...టిడిపి పాలనలో ఏం జరిగిందో చర్చిద్దాం... టైం , వెన్యూ మీరే చెప్పండి...జీవోలు అడ్డం పెట్టుకొని మీరేం చేశారో నేను చెబుతాను.... కులాన్ని ఎవరు తప్పు దోవ పట్టిస్తున్నారో తేలుద్దాం... దేశంలో మొదటిసారిగా రైతులకు పెట్టుబడి సహాయంకింద ఏడాదికి 13 వేల 500 రైతులకు అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మాత్రమే... మీరు చెప్పినట్టు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ అమలు కావడం లేదు ...అన్నదాత దుఖీభవ అమలవుతుంది హాస్టల్లో 53 లక్షల మంది రైతులకు ఈ పథకం అమలు చేయాల్సిందిగా ఏడు లక్షల మంది రైతులను తగ్గించారు... రైతులను ఎందుకు భ్రమలో పెడుతున్నారు కిలో అరటి రూపాయికి రైతు అమ్ముకుంటున్నారని ఈనాడు లోనే రాశారు... రైతును ఆదుకోకపోతే రైతు ద్రోహిగా చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారు రైతులకు రాష్ట్రంలో వ్యవసాయం అనేది ఒక నమ్మకం... మీరు చెప్పే పరిశ్రమలు రాష్ట్రంలో కనిపించవు.. ఎండమావుల్లో నీరు ఎంత ఉంటుందో ...చంద్రబాబు మాటల్లో నిజం కూడా అంతే ఉంటుంది... చంద్రబాబు ప్రజాధనాన్ని దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు తప్పుడు లెక్కలు చూపించి మోంధా నష్టాన్ని తగ్గించి చూపించే ప్రయత్నం చేస్తున్నారు

## చక్రద్వారా బంధంలో లక్ష దీపోత్సవం వైభవం౦ సనాతన ధర్మ పరిరక్షణకు సంకల్పం తెలిపిన రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు్న ఆలయ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం







**గోకవరం, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం చక్రద్వారా బంధం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం పరిసరాలు గురువారం రాత్రి భక్తుల నిండిన సముద్రంలా మారాయి. ఆలయ ప్రాంగణమంతా వెలుగుల పండుగలా మెరిసిపోయింది. భక్తులు చేతుల్లో దీపాలతో నిలబడి లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం దీపాలను వెలిగించారు. అనంతరం అపారమైన భక్తభావంతో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన సంస్కృతి, మన సంప్రదాయాలు భారతీయుల ఆత్మ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. కులమతాలకు అతీతంగా ఏకత్వంతో జీవించడం భారతీయుల ప్రధానత అన్నారు.హిందూ ధర్మ రక్షణ కోసం జీవితాంతం కృషి చేస్తాను అని సంకల్పం వ్యక్తం చేశారు. అంతేకాదు ఆలయ అభివృద్ధి విషయంపై కమిటీ సభ్యులు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహకారం కోరగా వెంటనే స్పందించిన కంబాల శ్రీనివాసరావు రూపాయలు 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళం ప్రకటించి భక్తుల ఆదరణను అందుకున్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:** రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు రామసేన సభ్యులు బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్నదొర, నాగ రమేష్, దేశాల నరేష్, మండే గౌతమ్, నండూరి దుర్గారావు, రాంబాబు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో దత్తత పై అవగాహన పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ప్రత్తిపాడు నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ నందు సమగ్ర బాల పరిరక్షణ పథకం లో భాగంగా, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నవంబర్ నెలనందు దత్తత పై అవగాహన చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకోవడంలో ప్రతీ ఒక్కరూ మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోకుండా చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకోవాలని సూచించారు. అలాగే చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకుంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ నెల అంతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్య లక్ష్మి లక్ష్మణరావు, సాదే లోవ రాజు,ఎంపీడీఓ రవికుమార్ వర్మ, ఈఓలు సూర్యకుమారి,చక్రావేణి, పలువురు సర్పంచ్ లు ఎంపీటీసీ సభ్యులు, వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు...

## గ్రామాల్లో పారిశుధ్య పనులను సకాలంలో పూర్తి చెయ్యాలి.

### ఎంపీడీవో జీవీడి ప్రసాద్.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 21 అఖండ భూమి:** గ్రామ పంచాయితీల్లో నెలకొన్న పారిశుధ్య పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యాం కలగకుండా ఉండేందుకు కార్మికులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ అన్నారు. కొయ్యూరు మండలం రావాణపల్లి సంపద కేంద్రం వద్ద ఎంపీడీవో జీవిడి ప్రసాద్, కార్యదర్శి రజనీ సర్పంచ్ కాకూరి లక్ష్మి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను చేపట్టారు. ఇక్కడ గ్రామంలో 4 వీధుల్లో కాలువలు, బావులు, వద్ద పారిశుధ్యం మరియు చెత్త తొలగింపు పనులను పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రోజువారి చెత్త సేకరణ లో పాటించాల్సిన పద్ధతులు అన్నీ గ్రామాల్లో వారం రోజుల్లో ఏయే పనులు నిర్వహణ అనే దానిపై ఇక్కడ కు మండలం నుంచి హాజరైన క్లాప్ మిత్రాలకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు డిప్యూటీ ఎంపీడీవో బాబురావు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మంత్రి టిజి భరత్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సత్యప్రభ





**ప్రత్తిపాడు, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి జి భరత్ ని మంగళగిరి ఏపీఐఐసీ చాంబర్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ పారిశ్రామికాభివృద్ధి వేగవంతం కోసం అవసరమైన చర్యలపై ఇద్దరు నేతలు విస్తృతంగా చర్చించారు.మహిళలు మరియు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన పరిశ్రమలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యప్రభ మంత్రిని కోరారు.ఎమ్మెల్యే ప్రతిపాదనలకు మంత్రి టిజి భరత్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు.

# అర్హులందరికీ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఎమ్మెల్సీ సోము వీర్రాజు... కమిషనర్ రాహుల్ మీనా**

**- 409 మంది లబ్ధిదారులకు గృహ రుణ మంజూరు పత్రాల పంపిణీ**





**రాజమహేంద్రవరం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఎమ్మెల్సీ సోము వీర్రాజు... కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం ఆనం కళా కేంద్రం నందు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) %-% 2.0 కింద 409 మంది లబ్ధిదారులకు రూ. 10.22 కోట్ల విలువైన గృహ రుణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. నగర కమిషనర్ రాహుల్ మీనా సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ 2.0 పథకంలో భాగంగా 409 మంది లబ్ధిదారులకు గృహ రుణ మంజూరు పత్రాలను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో నగరంలో రూ.15 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అరకొరగా రూ. లక్షా 80 వేలు ఇచ్చేదని.. ఇందులో రూ. లక్షా 50 వేలు కేంద్ర సాయం కాగా, రూ. 30 వేలు %చీ=జు+టా% నుంచి మ్యాచింగ్ చేసి ఇచ్చేవారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి నుంచి ఇచ్చిన దాఖలాలు లేవని.. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పునాది స్థాయిలో రూ. 60 వేలు., రూఫ్ లెవెల్ లో రూ. 60 వేలు., స్లాబ్ లెవెల్ లో మరో రూ. 60 వేలు., కంప్లీషన్ స్టేజిలో రూ. 70 వేలు విడుదల చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకం కింద ఒక్కో ఇంటికి సుమారు 20 టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతిఒక్క హామీని ఈ ప్రభుత్వం నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతోందని ఎమ్మెల్యే అన్నారు. ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం మొదలుకుని 3 గ్యాస్ సిలిండర్లు., తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అత్యంత పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నగరంలో 5,800 మందికి కొత్త రైస్ కార్డులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమానికైనా రైస్ కార్డులే కొలమానమని.. కనుక అర్హులెవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. అలాగే సదరం స్లాట్ బుకింగ్ ఓపెన్ అయిందని.. అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే జనవరి మాసంలో కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే నగరంలో శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు పరిరక్షిస్తూ.. మహిళలకు పూర్తి భద్రతను కల్పిస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కల అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మన రాష్ట్రానికి ఈ మధ్యకాలంలో మరో 5 లక్షల నూతన ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పెద్దసంఖ్యలో ఇళ్ల నిర్మాణాల ద్వారా దాదాపు 15 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇటు నిర్మాణ రంగం ద్వారా కూడా జీడీపీ వృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా సొంత ఇల్లు నిర్మించుకుంటున్న ప్రతిఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ పీఎంఏవై %-% 2.0 ద్వారా ప్రభుత్వం అర్బన్ ఏరియాలలో రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు వివరించారు. వీటితో పాటు ఎస్సీ, బీసీ వర్గాలకు అదనంగా రూ. 50 వేలు., ఎస్టీలకు రూ. 75 వేలు., పీవీజీటీలకు రూ. లక్ష అదనంగా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ మొత్తాన్ని నాలుగు విడతలలో చెల్లింపులు చేయనున్నట్లు చెప్పారు. కనుక లబ్ధిదారులు నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరక్టర్ దాసరి ప్రియ సౌజన్య, పీడీ(హౌసింగ్) బుజ్జి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ యానాపు యేసు, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఈఈ(ఇంజనీరింగ్) అలీ, ఈఈ(హౌసింగ్) రాజ్ కుమార్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం



**ం జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి**

**రాజమహేంద్రవరం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫిర్యాదులను జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొత్తం 21 మంది ఉద్యోగులు ఈ రోజు తమ ఫిర్యాదులు సమర్పించారని వివరించారు. గత ఉద్యోగుల గ్రైవేన్స్ లో వొచ్చిన అర్జీలపై నివేదిక అనంతర చర్యలపై సమీక్ష నిర్వహించండం జరిగింది. జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి గారి ఆదేశాలతో మహిళా ఉద్యోగుల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో వాష్‌రూమ్ సౌకర్యాల ఏర్పాట్లు జరుగు తున్నాయని తెలిపారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన వినతులపై చర్యలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు సమర్పించిన అర్జీలలో ప్రధానంగా ం సీతానగరం మండలం ముగ్గళ్ల గ్రామానికి చెందిన వి.ఆర్.ఓ గోసాల చిన్నా ట్రెజరీ టెక్నికల్ సమస్య కారణంగా నవంబర్ జీతం రాలేదని, వెంటనే పరిష్కరించాలని కోరారు. వార్ పట్టాభిరామయ్య (గ్రామ సర్వేయర్) గతంలో శస్త్రచికిత్స జరగడం వల్ల దూర ప్రయాణం చేయలేక, కొంతమూరు లేదా కాతేరు ప్రాంతాలకు డిప్యూటేషన్ ఇవ్వాలని అభ్యర్థించారు. అదేవిధంగా %ఙూా+జూా% ప్రతినిధులు ఆసుపత్రుల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు డైనింగ్ %ు% భద్రతా సౌకర్యాల లేమి, మెడికల్ విభాగంలో ఖాళీలు-వల్ల ఇబ్బందులు, పారామెడికల్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ అమలు, ట్రెజరీ అభ్యంతరాల కారణంగా %ూంజ% ఉద్యోగుల అలవెన్స్ బకాయిలు, సచివాలయాల్లో పనిచేస్తున్న %ం=రా%ల జీతాల నిలుపుదల, %=ుదీ% విభాగంలో బదిలీ అయిన ఉద్యోగికి ఎల్పీసీ/ఎస్.ఆర్ పంపకపోవడం వల్ల జీతం నిలిపివేత వంటి సమస్యలను వివరించి, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మహ్మద్ అలీ, జిల్లా ట్రెజరీ అధికారి ఎన్. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి హౌసింగ్ పిడి నాతి బుజ్జి, డివిజనల్ పంచాయతీ అధికారి ఎం నాగలత, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ ప్రిలిమినరీ మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**దరఖాస్తులు ఆహ్వానం చివరి తేదీ నవంబర్ 25**

**డిసెంబర్ 5 న దరఖాస్తుల స్క్రూటినీ**

**- బి శశాంక**

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ రాజమహేంద్రవరం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** సంచాలకుల వారి ఆదేశాల మేరకు, యూ.పి.యస్.సి నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ పరీక్షలకు అర్హత గల తూర్పుగోదావరి జిల్లా వాసులకు బి.సి., యస్.సి., యస్.టి. అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ అందించబడునని ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, రాజమహేంద్రవరం సంచాలకులు బి. శశాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు నవంబర్ 25, 2025 తేదీ లోపల రాజమహేంద్రవరం బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించ వలసి ఉంటుందన్నారు. డిసెంబర్ 05, 2025 తేదీన స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు, స్క్రీనింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి మెరిట్ ప్రాతిపదికన విజయవాడలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

**ఎంపిక ప్రక్రియ :** ఎంపిక రిజర్వేషన్ కోటా ప్రకారం %-% బి.సి. 66%, యస్.సి. 20%, యస్.టి. 14% నిష్పత్తిలో జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు బి.సి. భవన్, గొల్లపూడి, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా నందు సంపూర్ణ ఉచిత శిక్షణ అందించబడుతుందన్నారు.

**దరఖాస్తుకు అవసరమైన పత్రాలు**



అభ్యర్థుల బయోడేటా, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కుల జాబితాలు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,00,000/- లోపు మాత్రమే), ఆధార్ కార్డు ఫోటోస్టాట్ ప్రతులు,, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు. అభ్యర్థులు పై పత్రాలతో పాటు తమ దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో, సంగీత కళాశాల పక్కన, రాజమహేంద్రవరం కార్యాలయానికి నిర్ణీత సమయంలోగా అందజేయగలరనీ తెలియ చేయడం జరిగింది.

## మండలంలో విస్తృతంగా పర్యటించినఎమ్మెల్యే అయిలయ్య....









**ఆత్మకూర్ ఎం నవంబర్ 21. (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలో శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యవిస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, మండలకేంద్రంలోని కందాడి ఇందిరమ్మ లక్ష్మారెడ్డి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని నర్సపురం, రాఘవపురం, కూరేళ్ళ, రహీంఖాన్ పేట, టి రేపాక, పోతిరెడ్డిపల్లి, కొరిటికల్, పల్లె పహాడ్ గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేసి, పలు గ్రామాల్లో వాటర్ ప్లాంట్స్ ప్రారంభించి, ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది గ్రామాల్లో ఎనిమిది గృహప్రవేశలు చేసి లబ్ధిదారులందరికి యటా పొట్టేలు, పట్టుబట్టలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రమ్ ఇస్తామని గొప్పలు చెప్పి, మోసపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలోప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారం తో ఇందిరమ్మ ఇల్లు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న మున్సిపల్ అధికారులు



**భువనగిరి నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కేంద్రంలో గల హౌసింగ్ బోర్డ్ పరిధిలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ కు వెళ్లే దారిలో గత కొంతకాలంగా రాత్రి సమయాలలో మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు శుక్రవారం నాడు అడ్డుకున్నారు. ఈ అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని నిర్వాహకులకు సూచించారు. సందర్భంగా మున్సిపల్ పట్టణ ప్లానింగ్ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## టి ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్,టి ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బొబ్బల వెంకట్-రామ్ టామ్ రెడ్డి కు ఘన సన్మానం...!!!



**చండూరు మండలం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** చండూరు హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక మండల స్థాయి సైన్స్ సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బొబ్బల టామ్ రెడ్డి (వెంకట రామ్ రెడ్డి)ని ఘనంగా సత్కరించిన హెచ్ఎమ్ %ు% స్టాఫ్.... పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా టామ్ రెడ్డి తెలిపారు...

## చండూరులో ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు...!!!





**చండూరు మండలం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక మండల స్థాయి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ వూటుకూరు సుధాకర్ రెడ్డి, చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం, టిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బొబ్బల టామ్ రెడ్డి (వెంకట్ రామ్ రెడ్డి) జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నమ్మకానికి మూఢనమ్మకానికి, విశ్వాసానికి అంధ విశ్వాసానికి గల తేడాలను విద్యార్థులకు వివరించారు. సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని... జరిగే ప్రతి సంఘటన వెనుక సైన్సు దాగి ఉంటుందని వివరించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయికి ఎంపికైన ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలతో పాటు టిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ టామ్ రెడ్డి (వెంకట్ రామ్ రెడ్డి) బహుకరించిన జ్ఞాపికలను అతిథులు, అధికారులు కలిసి అందజేశారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అతిథులకు కూడా జ్ఞాపికలను అందజేశారు. మండల స్థాయి సైన్స్ సంబరాల్లో భాగంగా నిర్వహించిన చెకుముకి జిల్లా స్థాయి టెస్టులో ఎంపికైన చండూరుకు చెందిన సన్ షైన్ పాఠశాల, చండూరు హైస్కూల్, బోడంగిపర్తి గురుకుల పాఠశాల విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన...ఈ కార్యక్రమంలో చండూరు హైస్కూల్ హెచ్ఎమ్ కోటేశ్వర్ రెడ్డి, పుల్లెంల హెచ్ఎమ్ సరస్వతి, సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్,సీనియర్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బావండ్ల వీరేశం,సుధీర్ బాబు, ఆంజనేయులు, బాబమ్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి ఆయా పాఠశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా పిఎంఎంఎస్వై పథకం కింద మంజూరైన రూ. 2,54,000 చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని కోటిలంగాలపేట మత్స్య సహకార సంఘం సభ్యులకు పిఎంఎంఎస్వై పథకం కింద మంజూరైన రూ. 2,54,000 చెక్కును రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ ఇన్ఛార్జ్ దినేష్ కుమార్, మత్స్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస భక్తి పరవశం ం నరసాపురం అన్నసమారాధనలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావుబీ ఆలయ అభివృద్ధికి ?10,000 విరాళం ప్రకటించగా భక్తుల హర్షం









**గోకవరం, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కార్తీకమాసం సందర్భంగా కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలోని చొంగ వారి రచ్చబండ వద్ద శుక్రవారం నిర్వహించిన పవిత్ర అన్నసమారాధన కార్యక్రమం భక్తి, సేవా భావంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి రాగానే కంబాల శ్రీనివాసరావును కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలోని ఏగులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసి, గ్రామ ప్రజల అభ్యున్నతి, సుఖశాంతి కోసం పూజలు నిర్వహించారు. తరువాత అన్నసమారాధనలో పాల్గొన్న ఆయన భక్తులతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామీయ సంస్కృతి, భక్తి ఉద్యమాల పట్ల తన నిబద్ధతను తెలియజేసిన శ్రీనివాసరావు, కార్తీక అన్నసమారాధన నిర్వహణ కోసం ?10,000 /%-% విరాళం అందజేసి భక్తుల ప్రశంసలు అందుకున్నారు. "హిందూ దేవాలయాల అభివృద్ధి నా దౌత్యం" ం కంబాల శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమం అనంతరం గ్రామంలోని దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన కంబాల శ్రీనివాసరావుకు గ్రామస్తులు ఆలయ అభివృద్ధి కోసం సహాయం కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఆయన ం "హిందూ ఆలయాలు అభివృద్ధి చెందడం ధర్మ పరిరక్షణకు పునాది. మనం ఏం చేయగలిగితే అంత చేయాలి. ఆలయ అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తాను" అని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఆయన మాటలు విని ఆనందపడి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు రామసేన సభ్యులు బీజేపీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు %ు% భక్తులు ప్రాంతవ్యాప్తంగా అన్ని వయసుల వారు పాల్గొనడంతో కార్తీక భక్తి వాతావరణం సందడిగా నెలకొంది.

## సైన్సు అభివృద్ధి కోసం జీవితాంతం కృషిచేసిన సివి రామన్ సేవలు మరువలేనివి....

**ప్రముఖ జర్నలిస్టు శ్రీనివాస్....**



**భువనగిరి నవంబర్ 21. (ఆఖండభూమి న్యూస్):** సైన్స్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన సివి రామన్ సేవలు ఎప్పటికీ మరువలేమని సీనియర్ జర్నలిస్ట్ భువనగిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ సైన్స్ నా మతం, నా జీవితం అని అన్న ఆయన సైన్సును ఆరాధిస్తానని చెప్పి, విజ్ఞానాన్ని అందించేందుకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆకాశం నీలిరంగులో ఎందుకు ఉంటుంది, పగలు సమయంలో నక్షత్రాలు ఎందుకు కనిపించవు లాంటి అనేక ప్రశ్నలకు ఆయన తన పరిశోధనతో శాస్త్రీయంగా నిరూపించిన అత్యంత ప్రతిభావంతుడు అని అన్నారు. డాక్టర్ సివి రామన్ కేవలం 200 రూపాయలు ఖరీదు చేసే పరికరాలతో తన ప్రయోగాన్ని చేపట్టి అనేక విజయాలు సాధించి, ఆ ప్రయోగంతో నోబెల్ బహుమతిని అందుకున్నారని గుర్తు చేశారు. వైజ్ఞానిక శాస్త్రానికే ఆయన వైద్యుడిగా మారి ఎందరికో ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సైన్స్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు....

## నవ వధూవరులను ఆశీర్వదించిన మధు ఎమ్మెల్యే గొంగిడి



**యాదగిరిగుట్ట నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన వాసం రమేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం నాడు జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పాపట్ల నరహరి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆవుల సాయి యాదవ్, శివ, నవ వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా గంధం ఊరేగింపు...

**ఉరుసు వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సునీత....**



**ఆలేరు నవంబర్ 21.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని హజరత్ సయ్యద్ బదియోద్దీన్ జిందాషా మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. నిర్వాహకులు బీజని మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆమెను మాట్లాడుతూ అల్లా కరుణ, కటాక్షంతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు, ప్రముఖ న్యాయవాది బోట్ల పరమేశ్వర్, మైనార్టీ నాయకులు ఎండి ఫయాజ్, నాయకులు గంగాధరి సుధీర్, చిమ్మి శివ మల్లు, కుతాటి అంజన్ కుమార్, సరాబ్ సంతోష్ కుమార్, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....





**ఆత్మకూరు ఎం నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, మండల కేంద్రానికి చెందిన కందాడి ఇందిరమ్మ లక్ష్మారెడ్డి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు యటా పొట్టేలు, పట్టుబట్టలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రమ్ ఇస్తామని మోసపు మాటలు చెప్పి ఇవ్వలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో ఇందిరమ్మ ఇల్లు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులకు అందజేస్తూ, నిజమైన ప్రజాపాలనకు నిదర్శనంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ తండా మంగమ్మ, తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలి...

బిసి హక్కులపై పోరాటాలకు సిద్ధం....

రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య వెల్లడి....




**హైదరాబాద్ నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం శుక్రవారం నాడు హైదరాబాదులోని అశోక్ హెూటల్లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే రాజకీయ, ఆర్థిక, ఉద్యోగాలలో న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాజకీయాలకు అతీతంగా బీసీలు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ ఒకలభరణం కృష్ణమోహన్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి, విప్లవ సినీ నటులు, దర్శకులు, నిర్మాత ఆర్ నారాయణమూర్తి, సినీ డైరెక్టర్ శంకర్, బీసీ సంఘాల నాయకులు ర్యాగ అరుణ్ కుమార్, పల్లగొర్ల మోదిరాందేవ్ యాదవ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

## ఖాస్తురీ భా పాఠశాల లో నిత్యవసర సరుకులు అక్రమంగా తరలింపు

నిత్యవసర సరుకులను పట్టుకున్న స్థానికులు.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు ఖాస్తూరీ భా పాఠశాల నుంచి విద్యార్థులకు భోజనం తయారు చేసే నిత్యావసర సరుకులను వర్కర్స్ అక్రమంగా తరలిస్తుండగా స్థానికులు పట్టుకున్నారు. ఒకే రోజు పాఠశాల నుండీ మూడు సార్లు తరలిస్తుండగా అనుమానం వచ్చిన స్థానికులు వీటిని పట్టుకున్నట్టు తెలిపారు. వసతి గృహం నుంచి తరలిస్తున్న నిత్యావసర సరుకులలో రవ్వ, ఉప్పు, సోడి పిండి, పప్పులతో పాటు మరి కొన్ని నిత్యావసర వస్తువులు ఉన్నట్టు గుర్తించారు. ఈ పాఠశాల నుంచి గత కొంత కాలంగా వర్కర్స్ సహాయంతో చాలా నిత్యావసర సరుకులు తరలించి బయిట మార్కెట్ లో విక్రయిస్తున్నట్టుగా ప్రచారం ఉంది. పట్టుకున్న సరుకులను స్థానికులు వద్ద ఉంచి పై అధికార్లు కు పిర్యాదు చేసినట్టు తెలిసింది.

## ముగిసిన కార్తీకమాస శివచతుస్సప్తాహ భజనలు




**శ్రీశైలం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం కార్తీకమాసమ%శీ%తా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు మార్గశిర శుద్ధ పాడ్యమి అయిన ఈ రోజు 21.11.2025,తో ముగిసాయి. కార్తీక శుద్ధపాడ్యమి 22.10.2025 రోజున ప్రారంభించబడిన ఈ భజన కార్యక్రమంలో కార్తీకమాసమ%శీ%త కూడా నిరంతరంగా రేయి%శీ%బవళ్ళు అఖండ శివపంచాక్షరి నామభజనను చేయడం జరిగింది. కాగా ఈ భజనలలో కర్నూలు జిల్లాకు చెందిన మూడు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు అవకాశం కల్పించబడింది. శ్రీ గురునిమిషాంబదేవి భజన మండలి, కర్నూలు (22.10.2025 నుండి 27.10.2025 వరకు శ్రీ లక్ష్మీచెన్నకేశవ నాటక కళాభజన మండలి, కర్నూలు 27.10.2025 నుండి 01.11.2025 వరకు),శ్రీ గంగాభవాని సమేత కేదారేశ్వర స్వామి దేవస్థానం కమిటీ, కర్నూలు 01.11.2025 నుండి 06.11.2025 వరకు శ్రీ మౌళీ బసవేశ్వర భజన సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ జిల్లా (06.11.2025 నుండి 11.11.2025 వరకు), శ్రీ మల్లికార్జున భజన మండలి, సుంకేశ్వరహాల్, రాయచూర్ జిల్లా, కర్ణాటక 11.11.2025 నుండి 16.11.2025 వరకు శ్రీ ప్రభులింగ సేవా సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ (16.11.2025 నుండి 21.11.2025 వరకు), వారు భజనలను చేయడం జరిగింది. కాగా ఈ నాటి ముగింపు కార్యక్రమ%శీ%లో అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్లకు ఊయలసేవ




**శ్రీశైలం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలోకకల్యాణంకోసందేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# బూటకపు ఎన్కౌంటర్లలో ఆదివాసి, మావోయిస్టులను హత్య చేస్తున్న దోషులను శిక్షించాలి....

ప్రజా సంఘాల డిమాండ్....

**హైదరాబాద్ నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షాల నేతృత్వంలోని ప్రభుత్వం దేశ సహజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసి, మావోయిస్టులను సజీవంగా పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్లలో కాల్చి చంపడం భారత రాజ్యాంగానికి విరుద్ధమని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం నాడు బూటకపు ఎన్కౌంటర్లకు నిరసనగా హైదరాబాదులో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ సంపదలు అయిన అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి భవిష్యత్తు తరాలకు ప్రభుత్వ రంగ సంస్థలు లేకుండా చేసేందుకు నరేంద్ర మోడీ, అమిత్ షాల ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రజల హక్కుల కోసం, దోపిడి రహిత సమసమాజం కోసం పోరాడుతున్న మావోయిస్టులను సజీవంగా పట్టుకొని




బూటకపు ఎన్కౌంటర్లలో చంపుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మార్చి 31 వరకు దేశంలో మావోయిస్టులను లేకుండా చేస్తామని నిసిగ్గుగా ప్రకటిస్తున్న మోడీ, అమిత్ షాలు భారత రాజ్యాంగంపై చేసిన ప్రమాణానికి విరుద్ధంగా పనిచేయడం దేశ దౌర్భాగ్యం అని అన్నారు. వెంటనే




ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, బూటకపు ఎన్కౌంటర్లను విరమించాలని డిమాండ్ చేశారు. లేకుంటే దేశ ప్రజలు సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# అడవి సంపదలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే ఆదివాసి, మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారు




బిజెపి, మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి....

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ పిలుపు....

**ఆలేరు నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** దేశ ప్రజల కష్టార్జితం అయిన కోట్లాది రూపాయల విలువైన ఖనిజ సంపదను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అత్యంత అనుచరులైన కార్పొరేట్ శక్తులు అంబానీ, ఆదానిలకు దోచిపెట్టడంలో భాగమే అమిత్ షా నాయకత్వంలోని పోలీసు వ్యవస్థ ఆదివాసీలను, మావోయిస్టులను సజీవంగా పట్టుకొని కాల్చి చంపుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ఆరోపించారు. ఇది దేశ ప్రజా ద్రోహం అని, వెంటనే మనుషులను చంపే ఆపరేషన్ కగారును, బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు కమ్యూనిస్టు వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మారక విగ్రహం ముందు బూటకపు ఎన్కౌంటర్లు, ఆపరేషన్ కంగారులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలను, మావోయిస్టులను సజీవంగా పట్టుకొని కాల్చి చంపుతున్న పరిస్థితులలో అడవిలో పక్షులు, జంతు జీవరాసులు పోరాటయోధుల మరణాన్ని చూసి దుఃఖిస్తున్నాయని అన్నారు. మోడీ, అమిత్ షా లోకి మాత్రం ఏ కోశానా మానవత్వం లేకుండా మరణకాండ కొనసాగించడం అత్యంత దుర్మార్గమైన ఆటవిక చర్య అని అభివర్ణించారు. మోడీ అమిత్ షా ల ప్రజాస్వామిక చర్యలను తిప్పికొట్టేందుకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థి, యువజన, మహిళ లోకం ముందుకు వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, సిపిఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిక్క గణేష్, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, చీరబోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, గడ్డం మంకయ్య, కళ్ళెపు చంద్రయ్య, పంజాల మురళి, చీరబోయిన బాలయ్య, కుర్రి సత్యనారాయణ, గాజుల వెంకటేష్, నమిలే అంజిబాబు, కందుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు....

# పేద ప్రజల కంటిపాప, పేదల గుడిసెల్లో దీపం ధర్మ వితల్ రెడ్డి....

అమరవీరుల ఆశయాల సాధన కోసం ప్రజా పోరాటాలను విస్తృతపరచాలి....

**ఆలేరు నవంబర్ 21.(అఖండభూమి న్యూస్):** పేదల గుడిసెల్లో దీపమై, కష్టజీవుల కంటి పాపై, రైతాంగ, కార్మిక వర్గ రాజ్యం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం పోరాడి అమరత్వం పొందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, కోలనుపాక గ్రామ సర్పంచ్, ఆలేరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ధర్మ వితల్ రెడ్డి పోరాటాల, త్యాగాల బాటలో దృఢంగా ముందుకు సాగి, దోపిడి వ్యవస్థకు ప్రత్యామ్నాయమైన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించేందుకు పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ధర్మ వితల్ రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అమరవీరుల స్మారక స్థూపం వద్ద ధర్మ వితల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ముందుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం నాగరాజు అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సామర్థ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షాల ప్రభుత్వం రాజ్యాంగానికి, చట్టాలకు వ్యతిరేకంగా అప్రజాస్వమిక పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అడవిని నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీలను, పేదలను సైక్యం చేసి వారి బతుకులు మారాలని, అసమానతలు, అవస్థలు పోవాలని, దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా అందరూ సమానంగా జీవించాలని కోరుకుంటున్న మావోయిస్టు, విప్లవకారులను ప్రాణాలతో పట్టుకొని, బూటకపు ఎన్కౌంటర్లలో చంపుతూ, నిసిగ్గుగా ప్రకటించడం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. దేశ సంపద, వనరులు, ఉత్పత్తులు జాతికి అంకితం కావాలని, బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే మోడీ,



అమిత్ షా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న మావోయిస్టులను, అటవీ సంపదను కార్పొరేట్ సంస్థకు దోచిపెట్టడానికే మావోయిస్టులను, ఆదివాసీలను ఆపరేషన్ కగారు పేరుతో బుటకపు ఎన్కౌంటర్లలో కాల్చి చంపడం సమంజసం కాదని అన్నారు. 2026 మార్చి వరకు దేశంలో లేకుండా చేస్తామని చెప్పడం చూస్తుంటే విప్లవకారులపై మరింత దాడులను వేగవంతం చేయడంలో భాగమే ఈ మారణకాండ కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజలు బిజెపి, మోడీ, అమిత్ షా ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గాలను గమనిస్తున్నారని హెచ్చరించారు. సరైన సమయంలో బిజెపికి తగిన బుద్ధి చెప్పి, రాజకీయ సమాధి చేస్తారని హెచ్చరించారు. పార్టీ శ్రేణులు అమరవీరుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, దోపిడి రహిత నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పునరంకితమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఫోన్ చేసి ప్రజాసంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్, చీరబోయిన కొమురయ్య, పైసా రామదాసు, మామిడాల ప్రవీణ్, మహేష్, గజరాజు బిక్షపతి, పంజాల మురళి, కోలా క్రాంతి, గడ్డం మల్లేష్, బొజ్జ పరశురాం, మామిడాల మధు, మల్ల సాయి, పైసా రవి, ఆలేటి నరేష్, మామిడాల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు....

# ఆడబిడ్డల తక్షణ రక్షణ, న్యాయ, వైద్య సేవల కోసమే.. జెండర్ రీసోర్స్ సెంటర్ : ప్రత్తిపాటి







**చిలకలూరిపేట నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆడబిడ్డలకు తక్షణ రక్షణతో పాటు వైద్య, న్యాయసేలందించడంతో పాటు.. సంరక్షణా చర్యలతో కూడిన జెండర్ రీసోర్స్ కేంద్రాన్ని(ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం) ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని, మానసిక ఆందోళనతో కుంగుబాటుకు గురయ్యే వారికి కౌన్సిలింగ్ అందించడం మంచి ఆలోచనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన నాదెండ్ల మండల కేంద్రంలో మెప్మా, డీ.ఆర్.డీ.ఏ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ని ప్రారంభించి, బ్యాంక్ ఆఫ్ బరోడా నాదెండ్ల శాఖ నుంచి డ్వాక్రా మహిళలకు మంజూరైన రూ.89 లక్షల స్వయం సహాయక రుణాల చెక్కుల్ని పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులు..డ్వాక్రా మహిళల్ని ఉద్దేశించి మాట్లాడారు. డ్వాక్రా మహిళలతో పాటు, బయటి వారికి కూడా జెండర్ రీసోర్స్ సెంటర్ ఉచిత సేవలు అందిస్తుందని, నియోజకవర్గ మహిళలు ఈ సేవల్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల్ని అధిగమించాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా సంఘాలు ప్రపంచస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాయని, వాటి బలోపేతానికి ఆయన మరిన్ని చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలో 1530 డ్వాక్రా సంఘాలున్నాయని, బ్యాంకు రుణాల చెల్లింపులో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. డ్వాక్రా సంఘాలు, సభ్యులు తమపై బ్యాంకులకు ఉన్న నమ్మకాన్ని ఎల్లప్పుడూ కాపాడుకోవాలన్నారు. చిలకలూరిపేట మహిళా సంఘాలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా ఆడబిడ్డలు డ్వాక్రా సంఘాల్ని మరింత బలోపేతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. పల్నాడు జిల్లాకు 6 రీసోర్స్ సెంటర్స్ మంజూరైతే వాటిలో ఒకదాన్ని చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏర్పాటయ్యేలా కృషిచేసిన వెలుగు ప్రాజెక్ట్ పీడీ శ్రీమతి ఝాన్సీరాణి కృషిని అందరూ అభినందించాలన్నారు. మహిళా రక్షణ, సాధికారత సేవల నిమిత్తం ఏర్పాటు చేసిన జెండర్ రీసోర్స్ సెంటర్ నిర్వహణకు వెలుగు ఝాన్సీరాణి కేంద్రప్రభుత్వం నుంచి రూ.5 లక్షల నిధులు మంజూరు చేయించడంపై ప్రత్తిపాటి ఆమెను, ఇతర సిబ్బందిని పేరుపేరునా అభినందించారు. కార్యక్రమం చివర్లో అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ప్రభుత్వం అందించే ప్రీ స్కూల్ కిట్లను సీడీపీవో శాంతకుమారితో కలిసి ప్రత్తిపాటి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు,జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,టీడీపీ నాయకులు, పీడీ ఝాన్సీ రాణి, సామాక్య అధ్యక్షురాలు రజనీ కుమారి, ఎంపీడీవో స్వరూపరాణి, ఎమ్మార్వో కుటుంబరావు, గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**రౌతులపూడి నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం గంగవరం గ్రామంలో గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి మొత్తం 110 పశువులుకు చికిత్స అందించమని పశు వైద్యాధికారులు తెలిపారు గర్భకోశ వ్యాధులు పెయ్య దూడ పుట్టుక పెంపకం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకి వివరించారు ఈ వైద్య శిబిరానికి పశు వైద్యాధికారులు కాకినాడ పశుసంవర్ధన శాఖ ఉప సంచాలకులు డాక్టర్ అంబేద్కర్ శంకవరం సహాయ సంచాలకుల డాక్టర్ మనోజ్ కుమార్ జిల్లా పశు గను అభివృద్ధి సంస్థ కాకినాడ డాక్టర్ కళ్యాణి రౌతులపూడి పశు వైద్యఅధికారి డాక్టర్ ఇందుప్రియ ములగపూడి పశు వైద్యాధికారి డాక్టర్ కె రామమోహన్ ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సైపురెడ్డి కనకలక్ష్మీ రమణ మాజీ సర్పంచ్ పాశల సూర్యనారాయణమూర్తి శ్రీ సోమరౌతు చెంచుబాబు అధిక సంఖ్యలో రైతులు గంగవరం ఏ హెచ్ ఏ రాము రౌతులపూడి మండల ఏ హెచ్ ఏ సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా రైతు సంఘ లీడర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పిడి శ్రీనివాసరావు



**ఏలేశ్వరం,నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండల మహిళా సమాఖ్యలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మహిళా రైతు సంఘ లీడర్లకు శిక్షణ మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఎన్నిక కార్యక్రమం నిర్వహణలో భాగంగా కాకినాడ జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న డిపిఎమ్స్ మరియు అగ్రికల్చర్ ఏవో రాజేష్,హార్టికల్చర్ ఏవో దివ్యశ్రీ,ఎంపీడీవో రవి కుమార్ వర్మ,ఏలేశ్వరం వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా సర్కారిసేవగాఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**యర్రగొండపాలెం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 26న మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న ఇచ్చిన హామీ ప్రకారం సీ2050 ప్రకారం పంటల మద్దతు ధరల అమలు చట్టం చేయాలన్నారు. పంటల సేకరణ, ప్రాసెసింగ్, విలువ జోడింపు, అమ్మకాలపై మిగులులో రైతులకు వాటా ఇచ్చే విధానం రూపొందించాలి. దేశవ్యాపితంగా వ్యవసాయ మార్కెట్లు అన్నిటిని అన్ని పంటలను కనీస మద్దతు ధరలకు కొనే కేంద్రాలుగా అభివృద్ధి పరచాలన్నారు. రైతుల, కౌలు రైతుల, వ్యవసాయ కార్మికుల రుణాలు సమగ్రంగా మాఫీ చేయాలి. మైక్రో ఫైనాన్స్ సంస్థలను నియంత్రించాలి. రైతులకు వడ్డీ లేని రుణాలను అందించాలి. రిజర్వు బ్యాంకులో ఉన్న మిగులు నిధులను నాబార్డుకు తరలించాలన్నారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ 2025 బిల్లు విరమించాలి. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు విరమించాలి. నెలకు 300 యూనిట్ల లోపు గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలన్నారు. అమెరికా ఏకపక్షంగా విధిస్తున్న 50% సుంకాలకు వ్యతిరేకంగా పోరాడాలి. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు వద్దు. పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన జీవో ఉపసంహరించాలి. మన రైతులకు నష్టం కలిగించే పంటలు, పాడి దిగుమతులపై నిషేధం విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలి-ఎస్సై లక్ష్మీకాంతం



**ప్రత్తిపాడు, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** వాహనదారులు ప్రభుత్వ నియమాలు తప్పక పాటించాలని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం అన్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు.వాహనాల సంబంధించిన రికార్డులు పరిశీలించారు.రికార్డులు సరిగా లేని పలు వాహనదారులకు ఫైన్ విధించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలతో పాటు లైసెన్సు తప్పక కలిగి ఉండాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని,ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## జేగురుపాడులో క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ




**తూర్పుగోదావరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా కడియం మండలానికి సంబంధించి జేగురుపాడులో శుక్రవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలో అందరు పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్ర, షెడ్డు మిత్ర లతో ఈ శిక్షణ జరిగింది.గ్రామాన్ని ఎలా శుభ్రపరచడం అనేదానిపై ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. అందుకనే మండలంలో క్లాప్ మిత్రాలు, షెడ్డు మిత్రాలు అందరూ కలిసి జేగురుపాడు విచ్చేశారు. అందరూ కలిసి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర వద్ద శిక్షణ నిర్వహించారు. ఇంటింట చెత్త సేకరణ,గ్రామ శివార్లలో అధికంగా ఉండే చెత్తపోగులు తొలగించడం వంటి వాటిపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో నల్లం శ్రీనివాస్, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు అయినవిల్లి శ్రీనివాసరావు, రూప్ చంద్, శ్రీనివాస్ రెడ్డి,రావిపాటి సత్యనారాయణ,తాతారావు తదితర కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో అవును నేనే జి.మల్లికార్జున గౌడు.!

### శ్రీశైల దేవస్థానం లో నాటోల్గేట్,నా ఇష్టం.!

(శ్రీశైలం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్): దేవస్థానంలో గృహ నిర్మాణాలకు,భారీ కట్టడాలకు వస్తు సామాగ్రిని నేను అనుమతి ఇస్తా.! అంతా నా ఇష్టం నన్ను ఆపేదెవరు.! నా చేతులు తడపండి.! అంతా నేను చూసుకుంటాను టోల్గేట్ నాది దేవస్థానం రెస్ట్ బోర్డు చైర్మన్ అయినా ఈవో అయినా, ఏఈఓ అయినా నాకు సలాం కొట్టాల్సిందే.! శ్రీశైలం దేవస్థానంలో ఔట్సోర్సింగ్, వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జి. మల్లికార్జున గౌడ్, వీరిని టోల్గేట్ ఇన్చార్జిగా నియమించడం జరిగినది. వీరి విధులు శ్రీశైల దేవస్థానం చెక్ పోస్ట్ నుండి అనుమతి లేకుండా గృహ నిర్మాణ వస్తు సామాగ్రి శ్రీశైలం లోపలికి రాకుండా చూసు కొనేందుకు ఇతనికి దేవస్థానం అధికారులుప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పి నియమించడం జరిగి ఉన్నది దేవస్థానం. జి మల్లికార్జున గౌడ్ ఏ రోజు కూడాచెక్పోస్ట్ దగ్గర విధులునిర్వహిస్తున్నట్లు దేవస్థానం అధికారులకేకాదు, ఆ ప్రదేశంలో సీసీటీవీ కెమెరాలకు కూడా కనపడలేదుఅనికొందరు ఉద్యోగస్తులు గుసగుసలాడుకుంటున్నారు.శ్రీశైల దేవస్థానం



స్థలంలోఅక్రమగృహనిర్మాణాలు,భారీ కట్టడాలు ఎదేచ్ఛగాజరుగుతున్నాయి.ఈ అక్రమ నిర్మాణాలుఅరికట్టుటకు, దేవస్థానం ప్రత్యేకంగా టోల్గేట్ నుంచి అక్రమ నిర్మాణాలు కట్టుటకు ఎటువంటి వస్తు సామాగ్రి శ్రీశైలం లోపలికి రాకూడదని,ఏ నిర్మాణానికైనాఅనుమతి ఉన్న వాటికి మాత్రమే,ఈ గృహ నిర్మాణాలు కట్టుటకు వస్తు సామాగ్రిని అనుమతించవలసి ఉంటుంది. శ్రీశైలంలో అక్రమకట్టడాలకు, నిర్మాణాలకు వస్తు సామాగ్రిని ఏదేచ్ఛగా జి.మల్లికార్జున గౌడ్ అడ్డదారిలో దేవస్థానంలోకి పంపడం జరుగుతున్నది. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించగలరు. ఆ ప్రాంతంలో ఉన్న సి సి వి ఫుటేజ్ ని పరిశీలించిన, శ్రీశైలంలోకి ఎన్ని భారీ ట్రక్కులలో ఇసుక,డస్ట్, సిమెంటు, కంకర, రేకులు, ప్లంబింగ్ మెటీరియల్ వస్తున్నాయో అర్థం అవుతది. పైగా ఈ అక్రమ రవాణా భారీ వాహనాలకు ఎటువంటి టోల్గేట్ రుసుము కూడా చెల్లించుకోకుండా దేవస్థానం పరిసర ప్రాంతాలలోకి రావడం కోసమేరుపు. దేవస్థానం స్థలము ఆక్రమించుకుని,అక్రమ నిర్మాణా లు కట్టుకొనుటకు సంబంధించిన మెటీరియల్ను . జి మల్లికార్జున వర్క్ ఇన్స్పెక్టర్ చేతివాటంతోనే గృహాలకు సంబంధించిన పలు రకాల సంబంధించిన మెటీరియల్ వాహనాలు దేవస్థానంలోకి ప్రవేశిస్తున్నాయని సహ ఉద్యోగులు గుసగుసలు వ్యక్తం చేస్తున్నారు..,

# గోదావరిలో చేప రొయ్య పిల్లల విడుదల



**మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం**
**- కలెక్టర్ కీర్తి చేకూరి**
**- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమహేంద్రవరం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం ఉదయం ధవళేశ్వరం కంచర్ల ఘాట్ వద్ద ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిలో 50 లక్షల చేపపిల్లలు, 5 లక్షల రొయ్యపిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని తెలిపారు. చేపల వనరుల పెంపుతో పాటు, లైసెన్స్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వ పథకాల పరిధిలోకి తీసుకురావడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 4 వేల మంది వేట వృత్తిలో ఉన్నప్పటికీ, అనేక మంది లైసెన్స్ లేకుండా పని చేస్తుండటాన్ని గుర్తించి, ఈ నెలాఖరులోగా ప్రతి మత్స్యకార కుటుంబం రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలనే దిశగా మత్స్య, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సచివాలయంలో రూ.120 (బోట్, నెట్), రూ.50 (విసురవల) ఫీజుతో లైసెన్స్ దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, లైసెన్స్ పొందినవారికి గ్రూప్ ఇన్సూరెన్స్తో పాటు అన్ని పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. సభాధ్యక్షులు, రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, భారత దేశంలో చేపల ఉత్పత్తిలో 25.64% , రొయ్యల ఉత్పత్తిలో 75% ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్నదంటే రాష్ట్ర ఆక్వా రంగం ఎంత శక్తివంతంగా ఉందో స్పష్టమవుతోందని తెలిపారు. వ్యవసాయం, ఐటి వంటి రంగాలకు సమాన ప్రాధాన్యంతో ఆక్వా రంగాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దీని వల్ల రాష్ట్ర జీడీపీ పెరుగడమే కాక ప్రజల ఆర్థికాభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న మార్కెట్ సవాళ్లను తగ్గించేందుకు చేపలకు 20% సైజ్కు రూ.530 ధరను నిర్ధారించడం, రొయ్యలకు 20 నుండి 100 కౌంట్ల ధరలు ప్రకటించడం వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో వేటపై ఆధారపడి ఉన్న దాదాపు రెండువేల కుటుంబాల జీవనాధారాన్ని కాపాడేందుకు చేపలు పెరిగే కాలంలో వేట నిషేధాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలియ చేశారు. ఈ లోటును భర్తీ చేసేందుకు 80%-%1000 ఎమ్ఎమ్ సైజుల్లో నాణ్యమైన చేపపిల్లలను నదిలో వదలడం ద్వారా వనరులు పెంచడమే కాక 90% సర్వైవల్ రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొంథా తుఫాన్ వంటి విపత్తుల సమయంలో ఆదాయం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించా మన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ మత్స్యకారుల సహకార సంఘ ఇద్దరు అధ్యక్షులకు సత్కారం,ఫిష్ సీడ్ ఫామ్, కడియం %ఒ% మొంత తుఫానులో ఉత్తమ సేవలను అందించినందుకు ఉత్తమ గ్రామ మత్స్య సహాయకులకు సత్కారం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజమహేంద్రవరంలోని యుజి /పిజీ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ విజయవంతంగా పూర్తి చేసిన 30 మందికి సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జేడీ ఫిషరీస్ ఎన్. నిర్మలా కుమారి, మత్స్య కారులు స్థానిక ప్రజా ప్రతినిధులు మండల నాయకులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పందురి అప్పారావు, పుక్కళ్ల రాజు, తలారి మూర్తి, ఎడ్ల మహేష్, గుర్రాల వెంకట్రావు, ఆళ్ల ఆనందరావు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయితీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ మిత్ర శిక్షణా కార్యక్రమంలో ఎంపీ గారు ఫోటో ఎక్కడ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సమావేశాలు అధికారులు నిర్వహిస్తూ ఉన్నారు . అందులో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఫోటో కనిపించకపోవడం గమనార్హం గతంలో ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా మండలంలో మెడికల్ క్యాంపులో అధికారులు నిర్వహించారు అప్పుడు కూడా అనకాపల్లి ఎంపీ ఫోటో ఫ్లెక్సీలో లేకపోవడం గమనార్హం ఈరోజు మర్రిపాలెం పంచాయతీలో క్లాస్ మిత్ర శిక్షణ కార్యక్రమంలో కూడా అనకాపల్లి ఎంపీ ఫోటో ఫ్లెక్సీలో లేకపోవడం వలన కొందరు వివక్షతతో వేయలేదా ఆయన ఫోటో లేదంటే అధికారులు వేయకూడదని వెయ్యలేదని పలువురు ఆరోపిస్తున్నారు . ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు జరిగే సమయంలో అనకాపల్లి ఎంపీ ఫోటో వేయాలని కొందరు వాపోయారు

## గ్రంధాలయ వారోత్సవాల పోటీలలో ప్రతిభ చాటిన రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు



**యర్రగొండపాలెం నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం యర్రగొండపాలెం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చాటిన రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు చిత్రలేఖనంలో ఆర్. బాలాజీ నాయక్,బి. శివ కార్తీక్ నాయక్.వ్యాసరచన పోటీలో యన్. పవన్,వక్తృత్వ(డిబెట్)లో యమ్ . అక్షయ విజేతలు గా బహుమతులు అందుకోవడం జరిగింది.మండల విద్యాశాఖాధికారి పి ఆంజనేయులు విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందచేసి అభినందించారు.

## కార్తీక మాసం ముగింపు సందర్భంగా అయ్యప్పస్వాములకు ఘనమైన ప్రత్యేక పూజలు

**పుల్లలచెరువు గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు మేడికొండ రామారావు**



**పుల్లల చెరువు, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసం చివరి రోజు కావడంతో పుల్లల చెరువు మండలంలో భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప స్వాములు తమ దీక్షలో భాగంగా స్థానిక గంగమ్మ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపాసన, జపం, హారతుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం సంప్రదాయంగా కార్తీక మాసం ముగింపు సందర్భంగా అయ్యప్ప మాలధారులు ఈ ప్రత్యేక పూజలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా స్వాముల భజన బృందం 'స్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో గుడి ప్రాంగణం మార్మోగించింది. గంగమ్మ దేవాలయ పురోహితులు మాట్లాడుతూ%ఔ% అయ్యప్ప దీక్షలో భాగమైన నియమాలు, నిషేధాలను కట్టుబడి పాటిస్తూ, భక్తులు పరమశివానందం పొందాలని ఆశీర్వదించారు. అనంతరం అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. భద్రతా ఏర్పాట్లను స్థానిక పోలీసు సిబ్బంది నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్తీక మాసం ముగిసినా%ఔ% అయ్యప్ప స్వాముల ఆధ్యాత్మిక ప్రయాణం కొనసాగుతుందని, శబరిమాల యాత్రకు సిద్ధమవుతున్నట్లు భక్తులు తెలిపారు.

## పారా లీగల్ వాలంటీర్లుగా పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ

**చింతపల్లి ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జి చేతుల మీదుగా గుర్తింపు కార్డులు**





**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పారా లీగల్ వాలంటీర్లుగా స్వచ్ఛందంగా సేవలందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా నిలవాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ జడ్జి డి. భరణి అన్నారు. ఫారా లీగల్ వాలంటీర్లుగా శిక్షణ పొందిన పనసల చిట్టిబాబు కావడం కృష్ణకు చింతపల్లి ప్రథమ శ్రేణి జడ్జి చేతుల మీదుగా గుర్తింపు కార్డులు తీసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి డి. భరణి మాట్లాడుతూ చింతపల్లి జీకే వీధి కొయ్యూరు మండలాల్లో స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. న్యాయ విజ్ఞాన సదస్సులు పాఠశాలలు కాలేజీల్లో యువతి యువకులకు డ్వాక్రా మహిళ సంఘాలకు చట్టాలపై అవగాహన సదస్సులు కల్పించాలన్నారు. పారా లీగల్ వాలంటీర్లు కు ఎటువంటి జీతభత్యాలు ఉండవని స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సదవకాశాన్ని కల్పించాయన్నారు. అదేవిధంగా డిసెంబర్ 13 తేదీల్లో లోకు ఆధారంగా చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ కోర్టులో నిర్వహించనున్నామని పారాలిగా వాలంటీర్లు ప్రజలకు సమాచారం అందించాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జుడిషియల్ జడ్జి డి భరణి తెలిపారు.

## దేవస్థాన భూములపై ఇంటి స్థలాలు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్

**స్వాధీనం చేయకపోతే మే%-%2026లో మేమే ఆక్రమిస్తామని హెచ్చరిక**



**కాట్రేనికోన, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామ పంచాయితీ పరిధిలోని చీకురుమెల్లివారి పేట, వడ్డివారిపేట, గెద్దాడివారిపేట మధ్య ఉన్న సర్వే నం. 594లోని శ్రీ నీలాకంటేశ్వరస్వామి దేవస్థాన భూమిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. 1993లో అప్పటి ప్రభుత్వం దేవస్థాన భూమిలో 23 ఎకరాలను గుర్తించి ం భూలవారిపేట, బొంతువారిపేట, సాపేవారిపేట, చీకురుమెల్లివారిపేట, వడ్డివారిపేట, కొత్త ఆంధ్రపేట, గెడ్డదివారిపేట, ఐచెరువు, గొల్లగురువు గ్రామాలకు చెందిన పేదవారికి 380 ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ జరిగింది. కానీ అప్పటినుండి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఈ పట్టాలను లబ్ధిదారుల చేతికి స్వాధీనం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమెల్లి రవికుమార్ మాట్లాడుతూ**

"మూడున్నర దశాబ్దాలుగా మా కుటుంబాలు ఇంటి స్థలం కోసం ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం ఈ స్థలాలను లబ్ధిదారులకు స్వాధీనపరచాలి. లేనిపక్షంలో మే%-%2026లో మా ఇంటి స్థలాలను మేమే స్వాధీనం చేసుకుంటాం, గుడిసెలు వేసుకుంటాం" అని మీడియా ద్వారా హెచ్చరించారు. లబ్ధిదారుల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి....



**తుర్కపల్లి నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని ముదిరాజు సామాజిక వర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిని నాగరాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముదిరాజు మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక లెక్కల ప్రకారం 85 శాతానికి పైగా ముదిరాజులు రాష్ట్రంలో ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాల నుండి నా ముదిరాజులకు ఎలాంటి నిర్వహణ లేకుండా మత్స్య సహకార సంఘంలో సభ్యత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 98 సవరణ చేసి, ప్రతి జిల్లాలో ముదిరాజు భవనాలను నిర్మించాలని కోరారు. ప్రతి గ్రామంలో ముదిరాజ్ సంఘాలను ఏర్పాటు చేసి, ముదిరాజు భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం 2015 సంవత్సరంలో జీవో నెంబర్ ఇచ్చిన జీవో నెంబర్ 6 ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2009 సంవత్సరంలో ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏలో చేర్చాలని జీవో నెంబర్ 15 సర్వే ప్రకారం సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తరపున ఇవ్వాలని ప్రతి గ్రామంలో ముదిరాజులకు ఐదు ఎకరాల స్థలాలను కేటాయిస్తూ పండ్లతోటల పెంపకం కోసం యాక్టివ్ 1,70 ముదిరాజులకు వర్తించేలా చూడాలని కోరారు. బెస్త, గంగ పుత్రులు రెండు లక్షల మంది ఉంటే ముదిరాజులు 52 లక్షల పైబడి ఉన్నారని తెలిపారు. ముదిరాజులకు సర్వహక్కులు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.....

## శాంతి భద్రతలకు ... ఆటంకాలు కలిగిస్తే చర్యలు తప్పవు

**ఫరూక్‌నగర్‌లో విస్తృత కార్డెన్ సెర్చ్ తనిఖీలు**
**కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్న శంషాబాద్ డీసీపీ రాజేష్ కుమార్, ఏసిపి లక్ష్మీనారాయణ**





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంర్ నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శంషాబాద్ డీసీపీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో, షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో శుక్రవారం ఫరూక్‌నగర్ పరిధిలో విస్తృత కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రాంతంలో భద్రతా పరిస్థితులను బలోపేతం చేయడం, నేర కార్యకలాపాలను అరికట్టడం, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం లక్ష్యంగా పోలీసులు ఇంటింటి తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్‌లో భాగంగా ముఖ్యంగా అనుమానాస్పద ఇళ్లు, అద్దె గృహాలు, శివారు ప్రాంతాలు, వాహనాలు, లాడ్జిలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వాహనాలు, వ్యక్తుల వివరాలను సేకరించి డాక్యుమెంట్లు పరిశీలించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం అందిన ప్రదేశాల్లో ప్రత్యేక టీమ్‌లతో సమగ్ర సోదాలు నిర్వహించారు

# నాగలాపురం ప్రజా దర్బార్ కి ప్రజల నుండి విశేష స్పందన

**ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధతో పనిచేయాలి.**

**ప్రజా దర్బార్లో నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి.**

**సత్యవేడు నియోజకవర్గం తిరుపతి జిల్లా (అఖండ భూమి న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అధికారుల్లో శ్రద్ధతో పని చేయాల్సి ఉందని సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి చెప్పారు.శుక్రవారం నాగలాపురం వ్యాపార సంఘం కళ్యాణ మండపంలో కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి నాగలాపురం మండల అర్జీదారుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కార విషయంలో అధికారులు మరింత చొరవ చూపాలన్నారు. సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వినతులు అధికంగా వస్తున్న దృశ్య దీనిపై ఆయా శాఖ అధికారులు దృష్టి సారించడం తప్పదన్నారు. నిధులతో సంబంధం లేని వినతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండదన్నారు.ప్రజా దర్బార్లో వస్తున్న వినతలను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం ఎడనాడి పరిష్కార దిశలో ముందుకెళ్లాలి లేని పక్షంలో అశ్రద్ధ చూపితే సహించేది లేదంటే సున్నితంగా హెచ్చరించారు. దీనిపై తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ప్రజా దర్బారు వినతలకు సంబంధించి సమస్య పరిష్కారం కాని పక్షంలో అర్జీదారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రజాసంక్షేమం,ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా (ఎన్డీఏ )టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. పైగా పౌరులకు త్వరితగతిన సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ఐటీ,ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలను ఏ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.ప్రజలు సర్టిఫికెట్ల కోసం,దేవాలయ దర్శనాల,బస్సుల బుకింగ్,రెవెన్యూ సంబంధించిన అనేక సేవలను మనమిత్ర వాట్సాప్ ద్వారా సులువుగా పొందే అవకాశం ఉందన్నారు. దీన్నే ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.తదనంతరం వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతలను శంకర్ రెడ్డి స్వీకరించారు.వీటిని పరిశీలించే పరిష్కారం నిమిత్తం ఆయా శాఖ అధికారులకు పంపడం జరిగింది అంటూ మీడియాకి తెలిపారు. కాగా ప్రజా దర్బారు కార్యక్రమంలో ప్రజల నుంచి 197 వినతలు అందాయి.అంతకు మునుపు శంకర్ రెడ్డి వేదిక వద్దకు చేరుకోగానే స్థానిక టిడిపి నాయకులు పలువురు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం శంకర్ రెడ్డిని గజమాలతో సత్కరించారు. నాగలాపురం టిడిపి మండల అధ్యక్షులు ఎం ఈ శ్రీనివాస్ యాదవ్ నాగలాపురం మండల జనరల్ సెక్రెటరీ పర్తిబన్ నాగలాపురం మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్ ఈ కార్యక్రమంలో సురుటుపల్లి ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు,పిచ్చాటూరు సతీష్ నాయుడు,సత్యవేడు చంద్రశేఖర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు,నాగలాపురం టిడిపి మండల లీడర్స్ బాలాజీ రెడ్డి,సెల్వ కుమార్,భాస్కర్ శెట్టి, జాన్సన్ ,మండెల్ , వడ్ల కుప్పం టిడిపి లీడర్ వెంకటేష్ బాలాజీ రెడ్డి కుమారుడు. వెల్లూరు రాజశేఖర్ , నారాయణవనం టిడిపి మండల అధ్యక్షులు గిరిబాబు,క్లస్టర్ ఇంచార్జ్ షణ్ముగం,కేవిబి పురం క్లస్టర్ ఇంచార్జ్ మునుస్వామి యాదవ్ పలువురు టిడిపి నాయకులు,ప్రజలు పాల్గొన్నారు. వెల్లూరు యూత్ టీడీపీ లీడర్ శరవణ- అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.




# జూన్‌లో సందర్శించడానికి బెస్ట్ టూరిస్ట్ ప్లేసెస్ ఇవే!











జూన్ నెలలో కాస్త ఎండలు కూడా తగ్గుతాయి. అయితే ఈ నెలలో సరదాగా మీ పిల్లలు లేదా ఫ్రెండ్స్, ఫ్యామిలీతో ఎక్కడికైనా టూర్ వెళ్దాం అని ఆలోచిస్తున్నారా. అయితే మీకోసమే అద్భుతమైన సమాచారం. వేసవి సెలవులను ఎంజాయ్ చేయానికి వెళ్లాలి అనుకుంటే ఈ ప్లేసెస్ చాలా బెస్ట్ అంట. అక్కడి ప్రకృతి సౌందర్యానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోవాల్సిందేనంట. ఇంతకీ ఆ ప్లేసెస్ ఏవి అంటే? ప్రశాంతమైన పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు మధ్య ఎంజాయ్ చేయాలి అనుకుంటే లాన్స్డౌన్ బెస్ట్ ప్లేస్. ఇక్కడి తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్స్, టిప్ ఇన్ టాప్ వ్యూ పాయింట్, భుల్లా తాల్ వంటివి చూడటానికి చాలా బాగుంటాయి. ప్రశాంతమైన పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు మధ్య ఎంజాయ్ చేయాలి అనుకుంటే లాన్స్డౌన్ బెస్ట్ ప్లేస్. ఇక్కడి తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్స్, టిప్ ఇన్ టాప్ వ్యూ పాయింట్, భుల్లా తాల్ వంటివి చూడటానికి చాలా బాగుంటాయి.

1 / 5

అందమైన పర్వతాల మధ్య, సహజ పండ్లతోటల మధ్య మీ పిల్లలు లేదా ఫ్యామిలీతో సరదాగా గడపాలి అనుకుంటే ముక్తేశ్వర్ బెస్ట్ ప్లేస్. ఇక్కడ ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయం, పర్వతారోహన, చాఫ్లీ కి జాలి, కొంటల్లో ట్రెక్కింగ్ మంచి అనుభూతిని ఇస్తాయి. అందమైన పర్వతాల మధ్య, సహజ పండ్లతోటల మధ్య మీ పిల్లలు లేదా ఫ్యామిలీతో సరదాగా గడపాలి అనుకుంటే ముక్తేశ్వర్ బెస్ట్ ప్లేస్. ఇక్కడ ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయం, పర్వతారోహన, చాఫ్లీ కి జాలి, కొంటల్లో ట్రెక్కింగ్ మంచి అనుభూతిని ఇస్తాయి.

2 / 5

మీరు మీ స్నేహితులు లేదా బంధువులతో ఎంజాయ్ చేయాలి అనుకుంటే కనాటల్ బెస్ట్. ఇక్కడి అందమైన లోయలు, పూలతోటలు, సెలయేళ్లు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.అలాగే హిల్ స్టేషన్స్, దట్టమైన అడువులు, అందమైన ఆకాశాన్ని చూస్తు ఎంజాయ్ చేయవచ్చు. మీరు మీ స్నేహితులు లేదా బంధువులతో ఎంజాయ్ చేయాలి అనుకుంటే కనాటల్ బెస్ట్. ఇక్కడి అందమైన లోయలు, పూలతోటలు, సెలయేళ్లు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.అలాగే హిల్ స్టేషన్స్, దట్టమైన అడువులు, అందమైన ఆకాశాన్ని చూస్తు ఎంజాయ్ చేయవచ్చు.

3 / 5

భారతదేశపు మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన చోప్టా బెస్ట్ పర్యాటక ప్రదేశం. ఇక్కడి ఎత్తైన కొండలు, తుంగనాథ్ ఆలయం, ట్రెక్కింగ్, అందమైన ప్రకృతి సౌదర్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. భారతదేశపు మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన చోప్టా బెస్ట్ పర్యాటక ప్రదేశం. ఇక్కడి ఎత్తైన కొండలు, తుంగనాథ్ ఆలయం, ట్రెక్కింగ్, అందమైన ప్రకృతి సౌదర్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది.

4 / 5

సాహస యాత్రికులకు స్వర్గధామం మున్సియారి . ఇక్కడికి వెళ్లాలి అనుకునే వారు చాలా ఎంజాయ్ చేస్తారంట. ఉత్కంఠ భరితమైన ట్రెక్కింగ్ ఆనందాన్నిఇస్తుంది. సాహస యాత్రికులకు స్వర్గధామం మున్సియారి . ఇక్కడికి వెళ్లాలి అనుకునే వారు చాలా ఎంజాయ్ చేస్తారంట. ఉత్కంఠ భరితమైన ట్రెక్కింగ్ ఆనందాన్నిఇస్తుంది.

# ఆకర్షనీయమైన ప్రకటనలకు ఆకర్షితులై సైబర్ మోసాలకు గురికావద్దు ప్రజలను కోరిన సీఐ యాలాద్రి....

**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** సైబర్ మోసగాళ్లు నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్ ల ద్వారా, వైట్ సైట్లను రూపొందించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెబుతూ పెట్టుబడిదారులను ఆకర్షించి, మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు సీఐ యాలాద్రి ప్రజలకు సూచించారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్లో ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ నూతన కంపెనీ, ప్రసిద్ధ సంస్థ పేరు వస్తుందంటూ, తక్కువ ధరలో షేర్లు అందుబాటులో ఉన్నాయని, త్వరగా షేర్లు తీసుకుంటే ఎక్కువ లాభం వస్తుంది అంటూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఈమెయిల్ ద్వారా లింకులు పంపుతూ, మోసపూరిత వాగ్దానాలు చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. మోసగాళ్ళు పెద్ద కంపెనీ ఐపి వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వైఫ్ సైట్లను సృష్టించి, ఆ లింకుల ద్వారా బ్యాంకు అకౌంటు వివరాలు, ఆధార్, పాన్, యూపీఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారని అన్నారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసివేసి మాయం అవుతారని హెచ్చరించారు. కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికెట్లు, రసీదులు కూడా పంపి మోసం చేస్తారని వివరించారు. ఐపిఓ పెట్టుబడి పెట్టే ముందు ఎస్ఈబిఐ, ఎన్ఎస్ఈ, బిఎస్ఈ అధికారిక వైఫ్ సైట్లలో ఆ కంపెనీ నిజంగా ఐపిఓ నమోదు అయ్యిందో లేదో దొరికించుకోవాలని సూచించారు. సామాజిక మద్యమం, వ్యక్తిగత మెసేజ్ల ద్వారా వచ్చిన ఐపీఓ ఆఫర్లను ప్రజలు నమ్మొద్దని కోరారు. ఎవరైనా ముందుగా ముందస్తు లావాదేవీలు, రిజిస్ట్రేషన్ ఫీజు అడిగితే పంపోద్దని చెప్పారు. తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని సామాజిక మాధ్యమం, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానల్ ల ద్వారా రోజుకు వేళల్లో లాభం, 100% రిటర్న్ అంటూ ప్రకటనలు చేస్తారని తెలిపారు. చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. అనంతరం పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించి విత్ డ్రా చేయాలంటే టాక్స్, సర్వీస్ చార్జీల పేరుతో డబ్బులు అడుగుతారని చెప్పారు. చివరికి వైట్ సైట్ ఎస్ ఈ బి ఐ, ఆర్బిఐ వద్ద రిజిస్ట్రేషన్ అయ్యిందా అని తప్పనిసరిగా చూసుకోవాల్సిన బాధ్యత లావాదేవీలు చేసేవారిపై ఉందని గుర్తు చేశారు. గ్యారెంటెడ్ రిటర్న్, డబ్బులు మనీ అని చెప్పేవారిని నమ్మొద్దని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ యాప్, వైట్ సైట్లను ఉపయోగించొద్దని హెచ్చరించారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్, మెసేజ్ ల ద్వారా పెట్టుబడి పెట్టమని వత్తిరి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు....



# సోలోగా.. సేఫ్టీగా!



'సోలో ట్రావెలింగ్'పై అతివలు ఆసక్తి చూపుతున్నారు. ప్రశాంతంగా గడిపిరావడానికి ప్రయాణాలను ఆశ్రయిస్తున్నారు. మానసిక ఒత్తిడి తగ్గేందుకూ.. 'ట్రావెలింగ్'ను మించిన మందులేదని చెబుతున్నారు. అయితే, సరైన అవగాహన లేక.. ఒంటరి ప్రయాణికులు కొందరు ఇబ్బంది పడుతున్నారు. సోలో ట్రావెలింగ్ సేఫ్టీగా సాగాలంటే.. కింది సూచనలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. సోలో ట్రావెల్ చేద్దామనుకుంటే.. తక్కువ లగేజీతో మొదలుపెట్టండి. ఎందుకంటే, ఈ ప్రయాణమంతా మీ లగేజీని మీరే మోయాల్సి వస్తుంది. అందుకే, మీ వెంట ఎన్ని తక్కువ వస్తువులు ఉంటే.. అంతమంచిది. అంతేకాదు.. పొరపాటున మర్చిపోయినా.. దొంగతనానికి గురైనా మీరు ఎక్కువగా నష్టపోరు కూడా! సూట్‌కేసులకు బదులుగా.. బ్యాక్‌ప్యాక్‌ను తీసుకెళ్లండి. బడ్జెట్, సేఫ్టీ సమస్య కాకుండా ఉండాలంటే.. హోటల్స్‌కు బదులుగా, హాస్టళ్లలో చెక్ ఇన్ అవ్వండి. ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రావెలింగ్ హాస్టళ్లలో తక్కువ ధరలోనే మంచి సేఫ్టీతో కూడిన హాస్పిటాలిటీ లభిస్తుంది. అంతేకాదు.. మీలాగే ఒంటరిగా ప్రయాణించే ఎంతోమంది మహిళలు అక్కడ తారసపడతారు. అలాంటివాళ్లతో కనెక్ట్ అవ్వండి. కలిసి ప్రయాణాలను కొనసాగించండి. కొత్త ప్రదేశాలను సందర్శించినప్పుడు.. మొదటిరోజే మొత్తం తిరిగేయాలని అనుకోవద్దు. ఆయా ప్రదేశాల్లో సర్దుకోవడానికి మీ శరీరానికి కాస్త సమయం ఇవ్వండి. సిమ్లాను సందర్శించిన వెంటనే రాజస్థాన్‌లో వాలిపోయి.. అదేరోజు అక్కడి ఎడారుల్లో విహరిద్దామంటే కుదరదు. మంచుకొండలకు అలవాటైన మీ శరీరం.. ఎడారి ఎండలను తట్టుకోవాలంటే కనీసం ఒక్కరోజైనా పడుతుంది. అలాగే.. ప్రయాణాల వల్ల శరీరం కూడా అలసిపోతుంది.

# జుట్టు రాలిపోయి.. ఎప్పుడూ నీరసంగా ఉంటున్నారా.. మీ బాడీలో ఈ లోపం ఉన్నట్టే..



ఆరోగ్యకరమైన జీవితానికి పోషకాహారం పునాది. మనం తీసుకునే ఆహారంలో సరైన మొత్తంలో పోషకాలు ఉండటం చాలా ముఖ్యం. వీటిలో ప్రోటీన్ ఒక కీలకమైన పోషకం. ఇది మన శరీరానికి ఎంతో అవసరం. కణాల నిర్మాణం నుండి రోగనిరోధక శక్తిని పెంపొందించడం వరకు ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. దురదృష్టవశాత్తు, చాలా మంది ఆహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోలేకపోతున్నారు. సరైన మోతాదులో ప్రోటీన్ లేకపోతే మన శరీరం అనేక అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రోటీన్ లోపం వల్ల శరీరం ఎన్ని రకాలుగా ఇబ్బంది పడుతుంది, ఒకవేళ ఈ లోపాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయి అనే విషయాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ప్రోటీన్ లోపం మన శరీరంపై అనేక విధాలుగా ప్రభావం చూపుతుంది. మనం ప్రతిరోజూ తినే ఆహారంలో ఉండే ప్రోటీన్ మన శరీరానికి శక్తిని అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఒకవేళ మనం తీసుకునే ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోతే, మీరు క్రమంగా బలహీనంగా తయారవుతారు. చిన్నపాటి పనులు చేసినా కూడా త్వరగా అలసటకు గురవుతారు. శక్తి లేకపోవడం వల్ల రోజువారీ కార్యకలాపాలు కూడా కష్టంగా అనిపిస్తాయి. ప్రోటీన్ లోపం కేవలం కండరాల బలహీనతకు మాత్రమే కాకుండా ఎముకల ఆరోగ్యానికి కూడా హానికరం. ప్రోటీన్ ఎముకల సాంద్రతను కాపాడటానికి సహాయపడుతుంది. తగినంత ప్రోటీన్ లేకపోతే ఎముకలు బలహీనమవుతాయి. దీనివల్ల చిన్నపాటి గాయాలకే లేదా ఒత్తిడికే ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఉంది. వృద్ధుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది.

## జుట్టు రాలడం, చర్మ సమస్యలు

ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోతే జుట్టు ఎక్కువగా రాలిపోవడం ఒక సాధారణ సమస్య. ప్రోటీన్ జుట్టు నిర్మాణానికి అవసరమైన కెరాటిన్‌ను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ప్రోటీన్ లోపం వల్ల జుట్టు బలహీనంగా మారుతుంది, నిస్తేజంగా కనిపిస్తుంది సులభంగా విరిగిపోతుంది. చర్మ ఆరోగ్యం కూడా ప్రోటీన్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రోటీన్ చర్మ కణాల మరమ్మత్తు కొత్త కణాల ఉత్పత్తికి అవసరం. తగినంత ప్రోటీన్ లేకపోతే చర్మం పొడిబారుతుంది, నిర్జీవంగా మారుతుంది మరియు వివిధ రకాల చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. గాయాలు కూడా త్వరగా మానవు. శరీరానికి తగినంత ప్రోటీన్ లేకపోతే రోగనిరోధక శక్తి కూడా తగ్గుతుంది. ప్రోటీన్ యాంటీబాడీస్ ఉత్పత్తికి అవసరం, ఇవి ఇన్ఫెక్షన్లు వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి. ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటే శరీరం ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం పెరుగుతుంది తరచూ అనారోగ్యాల బారిన పడతారు.

## పిల్లల్లో ఎదుగుదల మందగించడం

పిల్లల సరైన ఎదుగుదలకు ప్రోటీన్ చాలా అవసరం. ఇది కండరాలు, ఎముకలు ఇతర కణజాలాల నిర్మాణానికి సహాయపడుతుంది. పిల్లల ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోతే వారి ఎదుగుదల మందగిస్తుంది. వారు వయస్సుకు తగ్గట్టుగా ఎత్తు మరియు బరువు పెరగరు. అంతేకాకుండా, వారి మానసిక అభివృద్ధి కూడా ప్రభావితం కావచ్చు.

## బరువు తగ్గడం, వాపులు, నొప్పులు

ప్రోటీన్ లోపం వల్ల కొందరు వ్యక్తులు విపరీతంగా బరువు తగ్గిపోతారు. ప్రోటీన్ శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలను అందిస్తుంది, ఇవి కండరాల నిర్మాణానికి మరియు నిర్వహణకు ముఖ్యమైనవి. ప్రోటీన్ లోపం కండరాల క్షీణతకు దారితీస్తుంది. ప్రోటీన్ మన శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడటానికి కూడా సహాయపడుతుంది. తగినంత ప్రోటీన్ తీసుకోకపోతే శరీర కణజాలాలలో ద్రవం పేరుకుపోతుంది. దీనివల్ల కాళ్లు, చేతులు, పొట్ట మరియు ఇతర భాగాలలో వాపు వస్తుంది. ఈ వాపుల వల్ల నొప్పులు కూడా వస్తాయి.

## మరిన్ని లక్షణాలు కూడా కనిపిస్తాయి:

గోళ్లు బలహీనంగా మారడం, సులభంగా విరిగిపోవడం.
చర్మం నిస్తేజంగా మారడం.
నిరంతరం అలసట, బలహీనత.
ఏకాగ్రత కుదరకపోవడం.
మూడ్ స్వింగ్స్, చిరాకు.
చిన్న గాయాలు కూడా ఆలస్యంగా మానడం.

# డిజిటల్ అరెస్ట్ ఏమిటె....



**ఆలేరు నవంబర్ 21. (అఖండభూమి న్యూస్):** ఇటీవల అనేక సందర్భాలలో చాలామంది సైబర్ మోసగాళ్ల వలన డిజిటల్ అరెస్ట్ అనే పదం తరచుగా వినిపిస్తోంది. ఇది నిజమైన చట్టపరమైన అరెస్టు కాదు. ఇది పూర్తిగా స్కాం/మోసం. డిజిటల్ అరెస్టు ఎలా జరుగుతుంది, స్కానర్లు ఎలా చేస్తారు. ఫోన్ కాల్/వీడియో కాల్ చేస్తారు. వారు పోలీస్, సిబిఐ, ఆర్బిఐ, ఫెడెక్స్, సైబర్ సేల్ నటించి, భయపెట్టే మాటలు చెబుతారని ఆలేరు సిఐ యాలాద్రి అన్నారు. శుక్రవారంనాడు ఆయన మీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్లో గల తన చాంబర్లో అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ మీ ఆధార్ కార్డుతో క్రైమ్ క్రైమ్ జరిగిందని భయభ్రాంతులకు గురి చేస్తే ప్రయత్నం. మీ ప్యాకెట్లో డ్రగ్స్ దొరికాయి, మీ బ్యాంకు అకౌంటు ఫ్రీజ్ అవుతుంది అని హెచ్చరికలు చేసి డబ్బులు కుంకునే ప్రయత్నం చేస్తారని చెప్పారు. అనంతరం వీడియో కాల్ ఓపెన్ చేయమని అంటారని అన్నారు. మీరు వీడియో కాల్ చేసి స్క్రీన్ ముందు కూర్చోవాలి అని చెబుతారని వివరించారు. ఇదేవారు మిమ్మల్ని చేసే డిజిటల్ అరెస్ట్ అని అన్నారు. చివరికి పేమెంట్/ఫైన్, సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో డబ్బులు గుండుకునే ప్రయత్నం చేస్తారని హెచ్చరించారు. ఇది పూర్తిగా నకిలీ పోలీసులు చేస్తే పని అని అన్నారు. నిజమైన పోలీసులు డిజిటల్ అరెస్టు చేయరు అని చెప్పారు. భారతీయ చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే పదం లేదని స్పష్టం చేశారు. వాట్సాప్, వీడియో కాల్ ద్వారా అరెస్టు చేయరు, డబ్బులు అడగరు, మీకు ఎవరితోనూ మాట్లాడదని చెప్పారని వివరించారు. మీకు డిజిటల్ అరెస్టు కాల్ వస్తే చేయాల్సిన పని వెంటనే కాల్ కట్ చేయమని తెలిపారు. ఎలాంటి డబ్బులు నేరస్తులకు పంపొద్దని సూచించారు. తమ ఫోన్కు వచ్చే ఓటిపి, బ్యాంకు, ఆధార్ వివరాలు ఇవ్వద్దని సూచించారు. స్క్రీన్ షేర్ వీడియో కాల్ చేయొద్దని అన్నారు. వెంటనే 1930 హెల్ప్ లైన్ కి కాల్ చేసి సైబర్ మోసాల నివారణకు సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ కింది లింకును వినియోగించాలని కోరారు. **https://cyber-crime.gov.in....**